# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :239 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 02-12-2025 | పేజీలు:4 వెల: 2.00


## పోలీస్‌ను కిడ్నాప్ చేసిన ఆటోడ్రైవర్

బెంగళూరు : కర్ణాటక రాజధాని బెంగళూరు లో సినీ ఫక్కీలో నాటకీయ ఘటన చోటుచేసుకుంది. బైకును ఢీకొట్టి పారిపోబోయిన ఆటోను ట్రాఫిక్ పోలీస్ ఆపడంతో.. ఆ ఆటో డ్రైవర్ ఏకంగా ట్రాఫిక్ పోలీస్‌నే కిడ్నాప్ చేశాడు. నవంబర్ 27న రాత్రి సదాశివనగర్ 10వ క్రాస్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. సదాశివనగర్ 10వ క్రాస్ దగ్గర ఓ ఆటో రాంగ్‌రూట్‌లో వచ్చి బైకును ఢీకొట్టింది. అయినా ఆటో డ్రైవర్ ఆపకుండా పారిపోయేందుకు ప్రయత్నించాడు. అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీస్ గమనించి ఆటోకు అడ్డంతిరిగాడు. ఆటోలో ఎక్కి కూర్చుని పక్కకు తీయమని డ్రైవర్‌ను ఆదేశించాడు. కానీ ఆటోడ్రైవర్ ట్రాఫిక్ పోలీస్‌తోపాటు ఆటోను ముందుకు పోనిచ్చాడు.ట్రాఫిక్ పోలీస్ ఆగుఆగు అంటూ హెచ్చరించినా కొద్ది ఆటో వేగం పెంచాడు. దాంతో ట్రాఫిక్ పోలీస్, ఆటోడ్రైవర్ మధ్య రన్నింగ్‌లోనే పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో ట్రాఫిక్ పోలీస్ ఆటోలో నుంచి కింద పడిపోయాడు. ఆటోను అనుసరిస్తూ వచ్చిన మరో ఇద్దరు పోలీసులు ఆయనను పైకిలేపారు.

## ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? ..



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఖమ్మం కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్యే నిదర్శనమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. వీరన్న బలవన్మరణం అత్యంత బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఇంది నిదర్శనమని చెప్పారు. వీరన్నది ఆత్మహత్య కాదని, ప్రభుత్వం చేసిన హత్య అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక బతుకులు భారమైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెల్లడించారు. కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని బాండ్లు రాసిచ్చారని, అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేయడం దుర్మార్గమని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.'కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం.వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ.15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు?రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి ఎవరూ అధైర్యపడకండి' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## జగదీప్ ధన్‌కర్‌కు సరైన ఫేర్‌వెల్ దక్కలేదు: ఖర్గే




న్యూఢిల్లీ: అనారోగ్య కారణాల వల్ల రాజ్యసభ మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని ఇవాళ రాజ్యసభ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే లేవనెత్తారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ ఇవాళ రాజ్యసభ చైర్మెన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. చైర్మన్ చైర్ లో ఆయన కూర్చున్న సమయంలో ఖర్గే మాట్లాడారు. రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన ఆయన తన ప్రసంగంలో మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ అంశాన్ని ప్రస్తావించారు. జగదీప్ ధన్‌కర్‌కు సరైన రీతిలో ఫేర్‌వెల్ దక్కలేదని, దీని పట్ల బాధగా ఉందని ఖర్గే అన్నారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు.ఖర్గే ఆరోపణలకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కౌంటర్ ఇచ్చారు. ధన్‌కర్ రాజీనామా ఓ పవిత్ర సందర్భమన్నారు. గతంలో ధన్‌కర్ పట్ల విపక్షాలు అనుచిత రీతిలో ప్రవర్తించినట్లు రిజిజు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత ఈ సమయంలో ఎందుకు ఆ అంశాన్ని ప్రస్తావించారని అడిగారు. మాజీ ఉపరాష్ట్రపతిని తమ భాషతో అవమానించారన్నారు. ధన్‌కర్‌ను తొలగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ విషయాన్ని తామేమీ మరిచిపోమని రిజిజు అన్నారు. ధన్‌కర్ రాజీనామా గురించి మాట్లాడవద్దు అని, చైర్ హుందాతనాన్ని ఎంతగా దిగజార్చారో తెలుసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కర్నీ గౌరవించాలని, ఇది చాలా దురదృష్టకరమన్నారు.

## దేశాభివృద్ధి కోసం విపక్షాలు కలిసి రావాలి

ఢిల్లీ: ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. దేశాభివృద్ధి మాత్రమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సమావేశాల్లో 10 బిల్లులను, కాలం చెల్లిన 120 రద్దు చేసే బిల్లు కూడా పార్లమెంటు సభ ముందుకు కేంద్రం తీసుకరానుంది. కాసేపట్లో పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్లమెంటు సమావేశాలకు ముందు మోడీ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నానని, చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పని సరి అని తెలియజేశారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నానని, దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలని అన్నారు. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా తమతో కలిసి రావాలని, పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని చురకలంటించారు. తాము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తామని, దేశప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. కొత్త ఎంపిలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలని, చట్ట సభల్లో డ్రామాలు వద్దు అని, మంచి చర్చలు జరగాలని మోడీ పేర్కొన్నారు. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డు తగలవద్దని కోరుతున్నానని, జిఎస్టి సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోడీ స్పష్టం చేశారు.



## క్యూర్-ప్యూర్-రేర్ రేవంత్ సరికొత్త మంత్రం



హైదరాబాద్,తెలంగాణ అభివృద్ధికి, విజన్-2047 సాకారానికి క్యూర్-ప్యూర్-రేర్ అనే మంత్రులను పఠిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. విజన్ తెలంగాణ-2047లో రెండు ప్రధాన అంశాలు ఉన్నాయని తెలిపారు. 1) విజన్, 2) వ్యూహం. ఈ రెండు ప్రధాన అంశాలను సాకారం చేసుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పారు. సంపదను సృష్టించి..పేదలకు పంచేకార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్టు తెలిపారు. దీనికిగాను పెట్టుబడులను ఆహ్వానించాలని పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.ఆదివారం రాత్రి ఆయన సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ సహా ఇతరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. డిసెం బరు 8, 9 తేదీల్లో జరగనున్న ప్రపంచ స్థాయి సదస్సులో ఎలాంటి వ్యూహం అనుసరిస్తున్నారన్న విషయంపై ఆయన వివరిం చారు. తెలంగాణను మరో రేంజ్‌కు తీసుకువెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానిస్తున్నామని, హైదరాబాద్‌ను మరో స్థాయి నగరంగా విస్తరించడంతోపాటు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. రాష్ట్రంలో గత అనుభవాల(విభజన కావొచ్చు) నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.తెలంగాణ విజన్-2047 పాలసీని ఓ అద్భుతమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దీనిని ఈ నెలలో జరగనున్న సదస్సులో జాతికి అంకితం చేస్తామని తెలిపారు. తెలంగాణ అంటే.. తిరుగులేని ఆర్థిక శక్తికి నిదర్శనమని తెలిపారు. విజన్ డాక్యుమెంటు లో కీలకమైన రెండు అంశాలు ఉన్నాయని.. వాటిని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. విజన్, వ్యూహం.. ఈ రెండు అభివృద్ధికి కీలక పాత్ర పోసిస్తాయన్నారు. విధానపరమైన పక్షవాతం లేకుండా, రాకుండా చూసుకుంటామన్నారు. తద్వారా ప్రభుత్వం ప్రవచించిన విధానాలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంటులో నీతి ఆయోగ్ సహా ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయనున్నట్టు వివరించారు.

### పేదరికం తగ్గిస్తాం..

రాష్ట్రంలో పేదరిక నిర్మూలన అనేది సవాలుతో కూడుకున్న విధానమని సీఎం చెప్పారు. దీనికిగాను సంపద సృష్టికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు చెప్పారు. పేదలకు ఆ సంపదను పంచడం ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు చెప్పారు. రాష్ట్రాన్ని 2034 నాటికి లక్ష కోట్ల రూపాయలు(ఒక ట్రిలియన్), 2047 నాటికి 3 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక వ్యవస్థగా మార్చనున్నట్టు తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణకు కీలక పాత్ర ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి.. రాబోయే సంవత్సరాల్లో ఇది మరింత పెరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కొత్తగా క్యూర్-ప్యూర్-రేర్ పాలసీలను తీసుకువస్తామని.. అన్ని విభాగాలు, శాఖలకు దీనిని వర్తింపచేస్తామని వివరించారు.

## తెలంగాణలో నేటి నుంచి కొత్త మద్యం దుకాణాలు షురూ!



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. కొత్త లైసెన్స్ లు దక్కించుకున్న దుకాణాదారులు ఈ రోజు నుంచి కొత్త మద్యం దుకాణాల్లో మద్యం అమ్మకాలు ప్రారంభించారు. కొత్త మద్యం దుకాణాల లైసెన్స్ ల గడువు ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు(రెండేళ్లపాటు) ఈ అమల్లో ఉంటుంది. ఈసారి మద్యం లైసెన్స్ దారులకు మంచి వ్యాపారం సాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ, పరిషత్, మున్సిపాలిటీ, కార్పొరేషన్, సహకార సంఘాల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మద్యం అమ్మకాలు కొత్త లైసెన్స్ దారుల కాలంలో రెట్టింపు సాగుతాయని ఎక్సైజ్ శాఖ అంచనాలు వేస్తుంది. త్వరలో జరగబోయే మేడారం జాతర వంటి భారీ ఉత్సవాలు కూడా మద్యం అమ్మకాలు భారీగా పెరగడానికి దోహదం చేయనున్నాయి. నూతన సంవత్సరం వేడుకలు ఉండనే ఉన్నాయి. దీంతో కొత్త లైసెన్స్ దారులు ఉత్సాహంగా తమ వ్యాపారం ప్రారంభించారు.

### పెరిగిన ఆదాయం

రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల నిర్వహణకు ఒక్కో దరఖాస్తు ధరను రూ.3 లక్షలకు పెంచడం ద్వారా ప్రభుత్వ ఖాజానాకు రూ..2,858 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి లభించింది. అంతకుముందు ఏడాది కంటే రూ.214 కోట్ల ఆదాయం ఎక్కువగా వచ్చింది. ప్రతి నెలా రూ.1,000 కోట్లకు పైగా ఎక్సైజ్ ఆదాయం వస్తుండగా, ఈ అక్టోబర్‌లో ఏకంగా రూ.3,675 కోట్లు వచ్చింది. ఆ నెలలో ఏకంగా రూ. 16 వేల కోట్లకు పైగా పన్ను ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది. ఏటా తెలంగాణ ఖజానాకు మద్యం ఆదాయం 39వేల కోట్ల మేరకు వస్తుండటం గమనార్హం.

### ఆరు విడతల్లో చెల్లింపు

మద్యం దుకాణదారులు ఏటా ఆరు విడతల్లో లైసెన్సు రుసుంను సమంగా చెల్లించాల్సి ఉంటుంది. వార్షిక లైసెన్సు రుసుంలో 25% మొత్తానికి 25 నెలలపాటు బ్యాంకు పూచీకత్తు ఇవ్వాలి. దుకాణం టర్నోవర్ వార్షిక లైసెన్సు రుసుంకు 10 రెట్లు దాటిన అనంతరం విక్రయాలపై 10% షాప్ టర్నోవర్ ట్యాక్స్‌ను వసూలు చేస్తారు. వ్యాపారులకు ఆర్డినరీ మద్యం విక్రయాలపై 27%, మీడియం, ప్రీమియం మద్యంపై 20%, బీర్లపై 20% మార్జిన్‌ను నిర్ణయించారు. జీహెచ్ఎంసీకి అవతల 5 కి.మీ. పరిధిలోని దుకాణాలకూ జీహెచ్ఎంసీ లోపలి దుకాణాల లైసెన్సు రుసుమే వర్తిస్తుంది. ఇదే నియమం రాష్ట్రంలోని మిగతా కార్పొరేషన్లకూ ఉంటుంది. అలాగే మున్సిపాలిటీ లేదా సెమీ అర్బన్ ఏరియాలకు అవతల 2 కి.మీ. పరిధిలోని వాటికి మున్సిపాలిటీల్లోని దుకాణాల మాదిరే రుసుం ఉంటుంది. స్పెషల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ గతంలో మాదిరిగానే ఏటా రూ.5 లక్షలుగా నిర్ణయించారు. అమ్మకాలను బట్టి రూ.1.10 కోట్లు, రూ.85 లక్షలు, రూ.56 లక్షలు, రూ.55 లక్షలు, రూ50 లక్షల చొప్పన ఆరు స్లాబ్‌లను నిర్ణయించారు. అయితే లైసెన్స్‌దారులు చెల్లించాల్సిన లైసెన్స్ ఫీజులో ఆరో వంతును ఎక్సైజ్ శాఖ ఇప్పటికే వసూలు చేయడం గమనార్హం. లైసెన్స్‌దారులు ఎప్పటిలానే దుకాణాలను ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచేందుకు అనుమతించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రం ఒక గంట అదనంగా అంటే రాత్రి 11 గంటల వరకు అమ్మకాలు సాగించే వెసులుబాటు కల్పించింది.

## ఒక్క సూసైడ్.. రెండు కోణాలు.. తండ్రి తప్పు.. భర్త తప్పు



హైదరాబాద్,అయితే, ఆమె మరణంపై భర్త రాజేష్, తండ్రి చిన్నరాముడు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఉండటంతో ఈ కేసులో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి.కులాంతర వివాహం ఆపై వేధింపులు?మాధురి మృతికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే, సుమారు 8 నెలల కిందట కర్నూలు జిల్లాకు చెందిన రాజేష్‌ను ఆమె కులాంతర వివాహం చేసుకున్నారు. పెళ్లయిన నాలుగు నెలల్లోనే అత్తింటి వారి వేధింపులు భరించలేక మాధురి పుట్టింటికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గర్భవతి అయిన మాధురి, సుమారు మూడు నెలల కిందట తల్లిదండ్రుల వద్దకు వచ్చారు. అప్పటి నుంచి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయిన మాధురి, తాజాగా తాడేపల్లిలోని తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

### భర్త రాజేష్ ఆరోపణలు.. "ప్రాణహాని" వాట్సాప్ మెసేజ్!

మాధురి మరణంపై ఆమె భర్త రాజేష్ తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మాధురి ఆత్మహత్యకు ఆమె తల్లిదండ్రులే కారణమని, అత్తమామలపై అనుమానం ఉందని ఆయన ఆరోపించారు. మాధురి మరణానికి కొన్ని రోజుల ముందు, తమ ఇద్దరికీ ప్రాణహాని ఉందని మాధురి వాట్సాప్ ద్వారా తనకు మెసేజ్ పంపిందని రాజేష్ వెల్లడించారు. తన భార్య మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

### తండ్రి చిన్నరాముడి సంచలన వ్యాఖ్యలు..


మరోవైపు, కుమార్తె మరణంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఐఏఎస్ అధికారి చిన్నరాముడు, తన బిడ్డను రాజేష్ మోసం చేసి పెళ్లి చేసుకోవడం వల్లే ఈ విషాదం జరిగిందని ఆరోపించారు. రాజేష్ వేధింపులతోనే మాధురి ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె తండ్రి స్పష్టం చేశారు. నా బిడ్డది ఇంటర్ కాస్ట్ మ్యారేజ్ కాదు. తానే దగ్గరుండి రిజిస్టర్ మ్యారేజ్ చేయించాను. రాజేష్ నా కూతురిని ట్రాప్ చేసి బలవంతంగా పెళ్లి చేసుకున్నాడు. విలాసాలకు అలవాటు పడి రాజేష్ అమ్మాయిలను మోసం చేస్తున్నారు అన్నారు. అంతకు ముందు కూడా మరో అమ్మాయిని ఇలానే ట్రాప్ చేసి మోసం చేశాడు అని ఆరోపించాడు. రాజేష్‌కు తనతో పడని వారి వాహనాలను పెట్రోల్ పోసి తగలబెట్టే హాబీ ఉంది అంటూ ఐఏఎస్ అధికారి చిన్నరాముడు పేరుకున్నారు.

### విచారణకు డిమాండ్

రాజేష్ మోసపూరిత చర్యలు, వేధింపులు, ఆపై తల్లిదండ్రుల ఇంటికి వచ్చిన తర్వాత నెలకొన్న పరిస్థితుల కారణంగానే మాధురి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుందనేది ఆమె తండ్రి ఆరోపణ. దీనికి విరుద్ధంగా, అత్తమామలే తన భార్య మృతికి కారణమని, వారికి ప్రాణహాని ఉందని మాధురి చివరిసారిగా మెసేజ్ చేసిందని భర్త రాజేష్ పేర్కొంటున్నారు.దీంతో మాధురి మృతి వెనుక అసలు కారణాలు ఏంటి, ఆమె ఆత్మహత్యకు పుట్టింటి వాతావరణం కారణమా, లేక రాజేష్ వేధింపులు కారణమా అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఎక్సైజ్, హెల్త్ సెక్యూర్టీ, జీఎస్టీ బిల్లులను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఇవాళ ప్రారంభం అయ్యాయి. లోక్‌సభలో ఇవాళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పలు బిల్లులను ప్రవేశపెట్టారు. 2025 సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. 1944 నాటి సెంట్రల్ ఎక్సైజ్ బిల్లును సవరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. హెల్త్ సెక్యూర్టీ, నేషనల్ సెక్యూర్టీ సెస్ బిల్లును కూడా మంత్రి ప్రవేశపెట్టారు. జాతీయ భద్రత, ప్రజా ఆరోగ్యం కోసం నిధులను పెంచాలని కోరుతూ బిల్లును రూపొందించారు. మణిపూర్‌కు చెందిన జీఎస్టీ సవరణ బిల్లును కూడా మంత్రి నిర్మల సభలో ప్రవేశపెట్టారు.మరో వైపు సిర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. సభ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. కేంద్రం ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిలిపివేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఓటర్ల జాబితా సవరణ కోసం కొన్ని రాష్ట్రాల్లో సిర్ ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే.




## కేరళ సీఎంకు బాంబు బెదిరింపులు.. అప్రమత్తమైన పోలీసులు



కేరళ: దేశంలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు బెదిరింపులు వచ్చాయి. సీఎం అధికారిక నివాసంతోపాటూ పాలయంలోని ఓ ప్రైవేట్ బ్యాంకు, సీఎం వ్యక్తిగత కార్యదర్శికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. సీఎం నివాసంతోపాటూ, మిగతా రెండు చోట్లా బాంబులు పెట్టినట్లు ఆగంతకులు మెయిల్ పంపించారు. ఈ బెదిరింపులతో అప్రమత్తమైన పోలీసులు సోదాలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో రెండు చోట్లా తనిఖీలు చేశారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు బెదిరింపు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంపాదకీయం

మంగళవారం 02-12-2025

# ఇదేమిటి 'సర్'.. తీరని బేజాం

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్దేశించిన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో నిర్ణయించడం జరుగుతోంది. ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజసమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునేందుకు మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి.బీహార్‌లో ఏ విధంగా అనేక లోపాలతో ఈ ప్రక్రియ సాగిందో ఇప్పుడు మిగతా రాష్ట్రాల్లోనే అదే తీరులో సాగుతుండటం గమనార్హం. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్న నిబంధన కాగితాలపైనే కనిపిస్తోంది. ఓటర్లు స్థానికంగా నివాసం ఉంటున్నట్టు ఇప్పుడు నిరూపించుకోవలసి వస్తోంది. గతంలో ఓటు వేసినా, అప్పటి ఓటర్ల జాబితాలో తన పేరు ఉన్నా సరే ఇప్పుడు పాత రికార్డులతో పనిలేకుండా తాను స్థానికుడిననే చట్టబద్ధతగా నిర్ధారించుకోడానికి రుజువు చూపించక తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది.అసలు ఎన్యూమరేషన్ విధానం రాజ్యాంగ సమ్మతి పొందిందా లేదా? సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు. అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

# పుడమి నొప్పులు పట్టించుకోలేమా?

న్యూఢిల్లీ,ఇది శీతాకాలమేనా? ఒకప్పుడు ఎలా ఉండేది. హైదరాబాద్లో ఈ సమయమంతా గజగజ వణకడమేకదూ? ఇప్పుడు ఆ చలి పులి భయమే లేదు. మూడు, నాలుగు నెలల క్రితం చూడండి. వద్దంటే వర్షాలు.. అచ్చం మేఘాలయలోలాగా. చిరపుంజి, మౌసిన్రామ్లోలాగా నిత్యం వానే. చిత్తడి చిత్తడే. ఇక ఎండాకాలంలో భరించలేనంత వేడి. అదీ ఒకటి, రెండు నెలలు ముందుగానే. ఏతావతా.. రుతువులు క్రమం తప్పుతున్నాయి. భాగ్యనగరమే కాదు.. ప్రపంచంలో ప్రతిమూలా ఇలాంటి అసాధారణ వాతావరణమే. గత వారం.. మంచు తుఫానుతో అమెరికాలోని పలు నగరాలు గడ్డకట్టుకుపోయాయి. మొత్తంగా చూస్తే.. ఆకస్మికంగా పెరిగే ఉష్ణోగ్రతలు, నిండా ముంచేసే వరదలు, ఆగని కార్చిచ్చులతో జనజీవనమే అతలాకుతలమైపోతోంది. ఒకప్పుడు అరుదుగా కనిపించే విపత్తులు, వాతావరణంలో అనూహ్య మార్పులు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఇదంతా మామూలే అన్న ధోరణికి ఆ పరిస్థితులు చేరుతున్నాయి. భూగోళానికి ఏదో జరుగుతోందనే భయం కలుగుతోంది. అయితే, వాతావరణంలో కనిపించే ఈ విపరీతమైన మార్పులకు కారణం మనమే. శిలాజ ఇంధనాలను ఎడాపెడా వాడేయడం ద్వారా గత శతాబ్దకాలంలో కార్బన్ డై ఆక్సైడ్, మిథేన్ వంటి గ్రీన్హౌజ్ వాయువులు భూగోళాన్ని పూర్తిగా కమ్మేశాయి. ఫలితంగా భూతాపం పెరిగింది. భూఉష్ణోగ్రతల పెరుగుదల ప్రకృతి విపత్తులకు కారణమవుతోంది. భూతాపం కట్టడికి ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోకుంటే వినాశనం తప్పదు. వాతావరణంలో అసాధారణ మార్పులు, పర్యవసానాలను తరచూ చవిచూస్తున్నాం.పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల్లాగానే హరికేన్లు కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సెప్టెంబర్ 2022లో ఫ్లోరిడా, ప్యూర్టోరికోలను గాలివానలు చుట్టుముట్టాయి. హరికేన్ ఫ్యూనా చేసిన నష్టం అంతా ఇంతా కాదు. విద్యుత్తు, మంచినీరు లేకపోవడంతో ప్యూర్టోరికో ప్రజలు విలవిల్లాడిపోయారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అధిక వర్షాలకు దారితీస్తాయి. సాధారణంగా వేడి వాతావరణం వల్ల నీరు ఆవిరై గాలిలో తేమగా మారి, తుంపరులుగా మారి వర్షాన్ని కురిపిస్తుంది. భూవాతావరణంలో వేడి పెరిగితే, మరింత నీరు ఆవిరిగా మారి, మరిన్ని మేఘాలు ఏర్పడి, భారీ వర్షాలు కురుస్తాయి. కొన్నిసార్లు పరిమిత ప్రాంతానికి పరిమిత సమయం మాత్రమే వాన దబదబా దంచేస్తుంది. ఇటీవల హైదరాబాద్లో మనం దీనినే తరచూ చూస్తున్నాం. ఈ క్లౌడ్బరస్ట్ వలనే గతంలో స్పెయిన్, ఆస్ట్రేలియాలను వరదలు ముంచెత్తాయి. బ్రిస్బేన్ వార్షిక సగటు వర్షపాతంలో 80% కేవలం ఆరు రోజుల్లోనే నమోదు అయిందంటే ఆ మార్పుల ప్రభావం ఏ మేర ఉందో అర్థం చేసుకోవచ్చు.ఇక.. ఉత్తరార్థగోళంలో కొన్ని ప్రాంతాల్లో కార్చిచ్చుల ముప్పు కూడా వేగంగా పెరుగుతోంది. అమెరికా పశ్చిమ ప్రాంత జనజీవనంలో వైల్ ఫైర్స్ భాగమే అయినా.. దాని వ్యాప్తి, ప్రచండత ఇటీవల బాగా పెరుగుతోంది. ఫ్రాన్స్, స్పెయిన్, పోర్చుగల్, గ్రీస్, క్రొయేషియా, అల్బేనియాలను ఇలాంటి కార్చిచ్చులే ఇటీవల చుట్టుముట్టాయి. 1970 నాటితో పోల్చుకుంటే.. 40 చదరపు కిలోమీటర్ల మేర కమ్మేసే కార్చిచ్చులు పశ్చిమ అమెరికాలో ఏడు రెట్లు పెరిగాయని పర్యావరణ శాస్త్రవేత్తల అంచనా. రెండేళ్ల నాడు కెనడాలో వేడిగాలులు అనూహ్య వేగంతో దావానలాన్ని రగిలించగా, అది కార్చిచ్చుగా మారి సమీప ప్రాంతాలన్నీ తగలబడ్డాయి. 2020లో కాలిఫోర్నియాలో 40 లక్షల ఎకరాల మేర భస్మీపటలం కాగా, వారంనాడు మళ్లీ అలాంటిదే భారీ ఆస్తి నష్టానికి కారణమైంది. మరోవైపు,వేడి పెరిగే కొద్దీ వాతావరణం పొడిగా మారిపోతుంది. భూతాపం పెరిగితే.. నీటివనరులు, భూమిపొరల్లోని తేమ త్వరితంగా ఆవిరి అవుతుంది. దాని వల్ల భూమి వేడెక్కే సమ యం తగ్గిపోయి.. భూమిపై గాలి వేడెక్కుతుంది. తద్వారా మరింత వేడి పెరుగుతుంది. వేడివాయువులు తీవ్రంగా, సుదీర్ఘకాలం



ఉండే కొద్దీ కరువు ఛాయలు పెరుగుతాయి. అమెరికాలో లేదా ఇతర దేశాల్లో దుర్భిక్షం తీవ్రంగా, ఎక్కువ కాలం కొనసాగడానికి కారణం ఇదే. గత 1200 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా పశ్చిమ అమెరికాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రాంతమంతా అత్యంత, అసాధారణ కరువును చవిచూస్తోంది. ఉష్ణోగ్రతల్లో స్వల్ప హెచ్చుతగ్గులు వాతావరణంలో అసాధారణ మార్పులకు దారితీస్తున్నాయి.భూమి వేడెక్కడం వల్ల సముద్రజలాలు కూడా వేడెక్కి మంచుదిబ్బలు కరగడానికి కారణమవుతోంది. శతాబ్దాలుగా గడ్డ కడుతూ వచ్చిన గ్లేసియర్లు వేగంగా కరిగిపోతుంటాయి. అలాస్కాలోని కొలంబియా గ్లేసియర్ ఇందుకు చక్కటి ఉదాహరణ. ప్రస్తుతం ఆ గ్లేసియర్ దాదాపు మాయమైనట్టే. గ్లేసియర్లు సూర్యకాంతిని పరావర్తనం చెందేలా చేస్తాయి. అలా భూమి వేడెక్కకుండా కాపాడుతుంటాయి. భూమిపై ఉన్న స్వచ్ఛమైన నీటిలో అధిక శాతం గ్రీన్లాండ్, అంటార్కిటికా మంచు ఫలకాల్లోనే ఉంది. అంటార్కిటికా కన్నా గ్రీన్లాండ్ గ్లేసియర్లు శరవేగంగా కరిగిపోతున్నాయి. ఇక్కడి మంచు ఫలకాలు వరుసగా 26వ ఏడు కూడా భారీగా కరిగిపోయాయి. గతంలో లెక్కించిన దాని కన్నా వందరెట్లు వేగంగా మంచుఫలకలు మాయమవుతున్నాయని తాజా పరిశోధనల్లో తేలింది. ఇలా హిమానీనదాలు కరగడం వల్ల సముద్రమట్టాలు పెరుగుతున్నాయి. ఇక.. గ్రీన్లాండ్లోని గ్లేసియర్లన్నీ కరిగిపోతే.. 6 మీటర్ల మేర సముద్రమట్టం పెరిగేంత నీరు వస్తుందని అంచనా. అంటార్కిటిక్ ఐస్ షీట్ మొత్తం కరిగిపోతే 17 మీటర్ల మేర మట్టాలు పెరిగే ప్రమాదం ఉంది.గత 150 ఏళ్లలో గ్లేసియర్లు కరిగిపోవడంతో ఇప్పటికే 20 సెంటీమీటర్ల మేర సముద్ర నీటి మట్టా లు పెరిగాయి. అమెరికాతీరాన అట్లాంటిక్, గల్ఫ్ ఆఫ్ మెక్సి కో సముద్ర నీటిమట్టాల పెరుగుదల ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో ఉన్నాయి. రికార్డు స్థాయి వర్షాలు దీనికి తోడు కావడంతో భీకర వరదలను అమెరికా తీర ప్రాంతాలు చవిచూశాయి. 1993 నుంచి లెక్కిస్తే.. సముద్ర నీటిమట్టాలు రెం డింతలు పెరిగాయి. మరోవైపు, వేడి వాతావరణం వల్ల ఆవిరయ్యే నీరు.. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు భారీగా మంచు కురవడానికి కారణమవుతోంది. 2021 నాటి మం చు తుఫాను టెక్సస్లో 295 బిలియన్ల డాలర్ల నష్టాన్ని కలగజేసింది. మానవ ప్రమేయం వల్లే పర్యావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. అమెరికాలో కార్చిచ్చులు, భార త్, పాకిస్థాన్లలో అధిక ఉ ష్ణోగ్రతలు, ఆసియాలో తుఫాన్లు, బ్రిటన్లో రికార్డు స్థాయి వర్షాలను అధ్యయనం చేసిన నిపుణులు, శాస్త్రవేత్తలు ఇదే అంశాన్ని స్పష్టం చేశారు. ప్రకృతి నుంచి తీసుకోవడమే కానీ.. తిరిగి ఇచ్చే అలవాటు తగ్గిపోవటం వల్లే ఈ వైపరీత్యాలన్నీ సంభవిస్తున్నాయని వారు హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెడ మార్పులపై ప్రపంచవ్యాప్తంగా 400 తులనాత్మక సమీక్షలు జరిగాయి. పర్యావరణ మార్పులకు మానవుల ప్రమేయమే కారణమని 80% సమీక్షలు కుండబద్దలు కొట్టాయి.

# లేబర్ కోడ్స్ కాదు.. కాపిటల్ కోడ్స్



న్యూఢిల్లీ,సంఘం ఏర్పాటు, గతంలో సంఘం రిజి స్టర్ చేసుకోవడానికి ఏడుగురు సభ్యులుంటే చాలు. దానిని ఇప్పుడు ఆ కంపెనీ కార్మికు ల సంఖ్యలో పది శాతం తప్పనిసరి చేశారు. దీని ప్రకారం, ఎవరైనా కొత్త సంఘం నిర్మాణం చేయాలంటే అసాధ్యం. ఎందుకం టే ఇన్ని నిబంధనల మధ్యలో కార్మికులు కొత్త సంఘం వైపు రావడం అసాధ్యం. కార్మికుల సంఘానికి ఎన్నికలు జరిపి ఒక సంఘానికి గుర్తింపు ఇస్తారు. ఆ సంఘం యాజమాన్యంతో కార్మికుల, ఉ ద్యోగుల సమస్యలపై చర్చించి, కొన్ని డిమాండ్లను సాధించుకుంటారు. ఇది సర్వసాధారణ ప్రక్రియ. అయితే గుర్తింపు సంఘానికి జరిగే ఎన్నికల్లో పోలైన ఓట్లలో 51 శాతంకు పైగా ఓట్లు వస్తేనే, ఆ సంఘానికి గుర్తింపు ఉంటుంది. అంతకన్నా తక్కువ వస్తే గుర్తింపు ఉండదు. ఆ ఎన్నికల్లో పాల్గొన్న సంఘాలలో 50 శాతం ఓట్లు వచ్చినా ఆ సంఘానికి గుర్తింపు ఇవ్వరు. యాజమాన్యం ఇష్ట ప్రకారం ఎవరితోనైనా చర్చలు జరపవచ్చు.ఇది పని హక్కుకు ఒక సూచిక. అయితే ఈ చట్టాలతో ఉద్యోగ నియామకాలు అనేవి ఫిక్స్‌డ్ టర్మ్, పర్మినెంట్ ఎంప్లాయిమెంట్‌లుగా విభజించారు. దీనికి ఎటువంటి ప్రాతిపదిక లేదు. రెండు విధానాలు ఉన్నప్పుడు ఎక్కువ ప్రయోజనాలు అందించే శాశ్వత ఉద్యోగాల కన్నా, ఎప్పుడుపడితే అప్పుడు తీసివేసే ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగాల నియామకానికి యజమానులు ఎక్కువ మొగ్గు చూపుతారు. అయితే ఇప్పటికే అటువంటి ప్రక్రియ విచ్చలవిడిగా కొనసాగుతున్నది. ఇది కేవలం కంపెనీలు, పరిశ్రమలలో మాత్రమే కాదు. ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా ఇది చాలా ఎక్కువగా అమలవుతున్నది. అందుకే ప్రభుత్వం నేరుగా నియమించే ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయింది. దాని స్థానంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల సంఖ్య ఎక్కువైంది. ఈ చట్టాల ద్వారా అది మరింత న్యాయమైనదినా ప్రభుత్వం చెప్పదలచుకుంది. ఇది అమెరికా నుంచి సాఫ్ట్‌వేర్ ద్వారా దిగుమతి అయి, ఇప్పుడు లేబర్ కోడ్‌లతో చట్టబద్ధమైంది. ఉద్యోగ నియామకాలతో పాటు తొలగించే ప్రక్రియ కూడా సులభతరం చేశారు.గత వారం రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తెస్తున్నట్టు ప్రకటించింది. ఇది గత కార్మిక విధానాలకు పూర్తిగా భిన్నంగా ఉండడం మాత్రమే కాకుండా పూర్తిగా పారిశ్రామికవేత్తల, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలంగా తయారు చేసినట్టు కనిపిస్తున్నది. ఇందులో నాలుగు విధానాలను ప్రత్యేకించి క్రోడీకరించారు. ఒకటి, పారిశ్రామిక సంబంధాలు, రెండవది వేతనాలు, మూడోది పని పరిస్థితులు, ఆరోగ్యం, నాలుగోది సామాజిక భద్రత.వీటన్నింటిని విడివిడిగా చూడడం కన్నా మొత్తంగా కార్మికులు, వారి హక్కులు అనే విషయాన్ని పరిశీలించాలి. ఏ కార్మికునికైన ముఖ్యమైనది ఉద్యోగ నియామకం. ఉద్యోగ నియామకంలో గతంలో శాశ్వత పని స్థలాలలో శాశ్వత ఉద్యోగులను నియమించాలి. ఏదైనా తాత్కాలిక పనులుంటే అక్కడ కాంట్రాక్టు కార్మికులను గాని, క్యాజువల్ వర్కర్లను గాని నియమించాలి. ఇది ప్రాథమికమైన సూత్రం.ఇది పని హక్కుకు ఒక సూచిక. అయితే ఈ చట్టాలతో ఉద్యోగ నియామకాలు అనేవి ఫిక్స్‌డ్ టర్మ్, పర్మినెంట్ ఎంప్లాయిమెంట్‌లుగా విభజించారు. దీనికి ఎటువంటి ప్రాతిపదిక లేదు. రెండు విధానాలు ఉన్నప్పుడు ఎక్కువ ప్రయోజనాలు అందించే శాశ్వత ఉద్యోగాల కన్నా, ఎప్పుడుపడితే అప్పుడు తీసివేసే ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగాల నియామకానికి యజమానులు ఎక్కువ మొగ్గు చూపుతారు. అయితే ఇప్పటికే అటువంటి ప్రక్రియ విచ్చలవిడిగా కొనసాగుతున్నది. ఇది కేవలం కంపెనీలు, పరిశ్రమలలో మాత్రమే కాదు. ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా ఇది చాలా ఎక్కువగా అమలవుతున్నది. అందుకే ప్రభుత్వం నేరుగా నియమించే ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయింది. దాని స్థానంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల సంఖ్య ఎక్కువైంది. ఈ చట్టాల ద్వారా అది మరింత న్యాయమైనదినా ప్రభుత్వం చెప్పదలచుకుంది. ఇది అమెరికా నుంచి సాఫ్ట్‌వేర్ ద్వారా దిగుమతి అయి, ఇప్పుడు లేబర్ కోడ్‌లతో చట్టబద్ధమైంది.ఉద్యోగ నియామకాలతో పాటు తొలగించే ప్రక్రియ కూడా సులభతరం చేశారు. గతంలో ఎవరినైనా ఒక ఉద్యోగిని, కార్మికుని తొలగించదలచుకుంటే ఒక క్రమపద్ధతి ఉ ండేది. ముందుగా కారణాలు తెలుపుతూ, ఒక మెమో ఇవ్వడం, దానికి వివరణ కోరడం, దానితో సంతృప్తి చెందకపోతే, ఇతర పద్ధతులన్నా పూర్తి చేసి తొలగించేవారు. ఒకవేళ కంపెనీ, ఇతర సంస్థల చర్యల మీద కోర్టుకుపోతే వారి ఉద్యోగం నిలిచి ఉండేది. కాని ఈ చట్టం ద్వారా అది పూర్తిగా కంపెనీ యజమానుల నిర్ణయమే. పైగా దానికి నైపుణ్యం లోపం అనే ఒక్క కారణాన్ని జత చేస్తే చాలు వాళ్లను తీసివేయవచ్చు. రెండోది, ఆర్థికపరమైన సమస్యల ఉ న్నందువల్ల తమ కంపెనీని రీస్ట్రక్చర్ చేస్తున్నామనే పేరుతో కూడా ఉద్యోగులను తీసి వేయవచ్చు. ఉద్యోగాలు కూడా రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు అని నియామక పత్రాలు ఇచ్చి, ఎల్లప్పుడు అభద్రతా భావంలోకి నెట్టివేసే అధికారం కంపెనీలకు ఇచ్చారు.ఇక జీతాలు కూడా ఒక నియమం లేదు. అందుకు ముందున్న కనీస వేతనాల సలహా మండళ్లను నామమాత్రం చేస్తున్నారు. అవి సలహాలు మాత్రమే ఇవ్వవచ్చునని, అంతిమ నిర్ణయం కంపెనీలకే ఇచ్చారు. అందువల్ల వేతనాల, నియామకం కేవలం కంపెనీల ఇష్టా రాజ్యంగా మారిపోతున్నది. ఇది కూడా ఇప్పటికే అమలులో ఉంది. ఎవరికి ఎంత జీతం ఇవ్వాలనే అంశం చట్టాలలో ఉన్నప్పటికీ అమలు విధానం మాత్రం కంపెనీలకే అప్పజెప్పారు. ఇంకొక ముఖ్యమైన విషయం, నెలకు పద్దెనిమిది వేల జీతం కన్నా తక్కువ ఉన్నా, అంతే ఉన్నా వారు కార్మికులు, ఉద్యోగులు కాదు. వారు మేనేజిమెంట్‌లో భాగం. అందువల్ల వారికి ఎటువంటి కార్మిక, ఉద్యోగ సంఘంలో చేరే హక్కు ఉండదు. ఇక్కడ నుంచే కార్మిక సంఘాలను, ఉద్యోగ సంఘాలను నిర్వీర్యం చేసే కుట్ర మొదలైంది.అదే విధంగా కార్మికుల, ఉద్యోగుల పని గంటలను ఎనిమిది గంటల నుంచి 10, 12 గంటల దాకా పొడిగించుకునే

## తీవ్ర అసంతృప్తిలో ఆ కీలక సామాజికవర్గం నేతలు..! ఎందుకు?

హైదరాబాద్, తెలంగాణ కాంగ్రెస్‌లో జిల్లా అధ్యక్షుల ప్రకటన అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది. డీసీసీ పీఠం ఆశించి భంగపడ్డ నేతలంతా పార్టీ ముఖ్యనేతల తీరుపై రుసరుసలాడుతున్నారు. పార్టీని నమ్ముకుని పని చేస్తే ఇదా మాకు మీరిచ్చే గౌరవం అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ముఖ్యమైన సామాజిక వర్గాలను పక్కన పెట్టడం చర్చకు దారితీస్తోంది. పొలిటికల్ పార్టీలలో సామాజిక సమీకరణాలు చాలా కీలకం. అలాంటిది ఉత్తర తెలంగాణలో రాజకీయంగా చైతన్యం కలిగిన.. వెలమ సామాజిక వర్గానికి ఈసారి ఒక్క డీసీసీ కూడా దక్కకపోవడంపై చర్చ జరుగుతుంది. మొన్నటి వరకు నాలుగు జిల్లాలకు అంటే..వరంగల్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు వెలమ సామాజికవర్గానికి చెందిన వారు ఉండే వారు. కానీ ఈసారి ఒక్క డీసీసీ పీఠం కూడా వెలమ వర్గానికి దక్కకపోవడంతో ఆ సామాజిక వర్గం నేతలు అసంతృప్తితో వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, మహబూబాబాద్ డీసీసీల ఎంపికపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. జనగామ డీసీసీ పోస్ట్‌ను గత ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సీరెడ్డి ఆశించారు. వీరిద్దరికి కాకుండా కొంతకాలంగా పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న లకావత్ ధన్వంతికి జనగామ డీసీసీ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వడంపై కొందరు నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక మహబూబాబాద్ డీసీసీ ఆశించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డికి కాకుండా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ భార్య భూక్య ఉమాకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడంపై వెన్నం వర్గం రగిలిపోతోంది.ఇక ఉమ్మడి కరీంనగర్‌లోని జగిత్యాల డీసీసీ పోస్ట్‌ను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ తన వర్గానికి ఇప్పించుకోవాలనుకున్నారు. తన మద్దతు కూడా జువ్వాడి నర్సింగారావుకి ప్రకటించారు. కానీ మాజీమంత్రి జీవన్ రెడ్డి తన సీనియారిటీ అంతా ఉపయోగించి తన అనుచరుడు నందయ్యకు ఇప్పించుకున్నారు. దీంతో అటు సంజయ్..ఇటు జువ్వాడి ఇద్దరూ హర్ట్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ పెద్దల దగ్గర తన ఆవేదన వెళ్లగక్కారట ఎమ్మెల్యే సంజయ్.

### స్వయంగా మంత్రి చెప్పినా నో యూజ్?

ఇక కరీంనగర్ డీసీసీ పదవిని కరీంనగర్ పార్లమెంట్ నుంచి పోటీ చేసిన వెలిచాల రాజేందర్ ఆశించారు. అయితే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు డీసీసీ పోస్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలకు డీసీసీలుగా అవకాశం ఇవ్వము అని చెప్పి ఇప్పుడెలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారట వెలిచాల. మేడ్చల్ డీసీసీ పదవిలో మరోసారి తననే కొనసాగించాలని హరివర్ధన్‌రెడ్డి కోరారు. కానీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వజ్రేష్ యాదవ్‌కే డీసీసీ పోస్ట్ ఇవ్వడంపై హరివర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఇక నల్లగొండ డీసీసీ పదవిని గుమ్మల మోహన్ రెడ్డి ఆశించారు. మోహన్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రధాన అనుచరులలో ఒకరు. అయితే జిల్లాలో మంత్రి చెప్పిన వారికి కాకుండా..పున్నా కైలాష్ నేతకు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా డీసీసీ ఆశించిన కంది శ్రీనివాస్ రెడ్డి కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారట.ఇక డీసీసీ దక్కిన వారిలో కూడా కొందరు అసంతృప్తితో ఉన్నారు. యాదవ కురుమ కోటాలో మంత్రి పదవి ఆశించిన బీర్ల అయిలయ్యకు..భువనగిరి డీసీసీ అధ్యక్ష పీఠం కట్టబెట్టారు. దీంతో తనను జిల్లాకే పరిమితం చేస్తున్నారనే అసహనంతో ఉన్నారట అయిలయ్య. మరో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కూడా అసంతృప్తితో ఉన్నారట. కాంగ్రెస్ తరఫున గెలిచిన ఎంబీసీ ఎమ్మెల్యేల్లో తాను ఒక్కడినే ఉన్నానని..మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతుంటే మరోసారి పెద్దపల్లి జిల్లాకే డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేశారని నిరాశలో ఉన్నారట.

### డీసీసీల ఎంపికలో రూల్స్ అన్నీ బ్రేక్..!

అసంతృప్తులు, నిట్టూర్పులు ఇలా ఉంటే..ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ డీసీసీల ఎంపిక కోసం మొదట్లో పెట్టిన రూల్స్ అన్నీ బ్రేక్ అయ్యాయి. ఒక్క పోస్టుకు ఒక్కరే ఉండాలని చెబితే..5 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు కార్పొరేషన్ ఛైర్మన్లు, 12మంది పార్టీ వైస్ ప్రెసిడెంట్లకు డీసీసీలలో చోటు దక్కింది. గతంలో డీసీసీలుగా పని చేసిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలనే నిబంధన పెట్టినా..నాగర్ కర్నూల్ డీసీసీగా కొనసాగుతున్న వంశీకృష్ణకే మరోసారి అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం డీసీసీలుగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు నో ఛాన్స్ అని చెప్పారు. కానీ సిద్దిపేట జిల్లా డీసీసీ పోస్ట్‌ను..ఇప్పటి వరకు డీసీసీగా ఉన్న నర్సారెడ్డి కూతురు అంక్షారెడ్డికి ఇచ్చారు.ఇంకా మిరాకిల్ ఏంటటే..డీసీసీ పోస్టుకు దరఖాస్తు కూడా చేయని శివసేనారెడ్డికి వనపర్తి జిల్లా పగ్గాలు కట్టబెట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా ఎంపిక చేసేట్లు అయితే..ఏఐసీసీ పరిశీలకుల పర్యటనల పేరుతో హంగామా ఎందుకు చేశారంటూ ప్రశ్నిస్తున్నారు లీడర్లు. మొత్తం మీద డీసీసీల ఎంపిక కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పిగా మారిందట. పంచాయితీ ఎన్నికల ముందు నేతల మధ్య విభేదాలు పార్టీకి నష్టం చేస్తాయని జిల్లా నేతలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఇష్యూను హస్తం పార్టీ పెద్దలు ఎలా సాల్వ్ చేస్తారో చూడాలి.

# సికింద్రాబాద్ స్టేషన్ ఇక పూర్తి స్థాయిలో..!!

హైదరాబాద్,రైల్వే ప్రయాణీకులకు బిగ్ అప్డేట్. హైదరాబాద్ రైల్వే స్టేషన్ల పై కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేసారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఎప్పుడు పూర్తయ్యేది వెల్లడించిన ఆయన..నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. అందు లో భాగంగా తొలి విడతలో హైటెక్ సిటీకి ధీటుగా అక్కడి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయి. అదే విధంగా మరి కొన్ని స్టేషన్ల పైన రైల్వే శాఖ ఫోకస్ చేసింది.రైల్వే శాఖ హైదరాబాద్ – సికింద్రాబాద్ పరిధిలోని ప్రధాన స్టేషన్ల అభివృద్ధి పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. అధునాతనంగా తీర్చిదిద్దిన చర్లపల్లి స్టేషన్ తరహాలోనే మరో రెండు స్టేషన్లను డెవలప్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వీటిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని కిషన్ రెడ్డి చెప్పారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీ లించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్ల డించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను రూ. 26 కోట్లతో ఫస్ట్ ఫేజ్‌లో పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

### కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవుల ప్రకటన..!!

అదే విధంగా సెకండ్ ఫేజ్‌లో రూ. 10 కోట్లతో అప్రోచ్ రోడ్లు, కొత్త భవనాల నిర్మాణం చేపడు తున్నామన్నారు. ఇక్కడ ప్రతి రోజు 62 సబర్బన్ ట్రైన్లు, ఎంఎంటీఎస్ ట్రైన్లు ఆగుతున్నాయని వివరించారు. ఈ స్టేషన్‌ను ఆధునికరించిన తర్వాత హైదరాబాద్‌లోని మిగతా ప్రాంతాలకు మరింత కనెక్టివిటీని పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.సంక్రాంతి పండుగ సమయంలో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ వద్ద 16 స్పెషల్ ట్రైన్లు ఆపబోతున్నాం. హైటెక్ సిటీతో పోటీ పడే విధంగా ఇక్కడి స్టేషన్‌ల నిర్మాణాలు ఉంటాయని ఆయన అన్నారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2026 ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతుందని చెప్పారు.

# రికార్డు బద్దలుకొట్టింది పో

హైదరాబాద్,ఒక దానిని మించి మరోటి.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రస్తుతం మామూలుగాలేదు. ఎకరం వందల ఎకరాలు విలువ చేస్తున్నాయి. గత కొనుగోళ్లను మించి ధరలు పలుకుతున్నాయి. రియల్ ఎస్టేట్ పరిస్థితి దిగజారిపోతున్న పరిస్థితిలో హైదరాబాద్ రియల్ మార్కెట్ మాత్రం రోజురోజుకు రికార్డులు బద్దలు కొడుతుండడం విశేషం. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా మరోసారి నిరూపించుకుంది. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం, కోకాపేటలోని ‘నియోపోలిస్ లేఅవుట్’లో శుక్రవారం హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) నిర్వహించిన ఈ–వేలంలో భూమి ధరలు రికార్డుస్థాయికి చేరాయి. ఎకరానికి రూ.151.25 కోట్లు ధర పలకడం ద్వారా, ఇది హైదరాబాద్ చరిత్రలోనే అత్యధిక ధరగా నమోదైంది. ఈ విజయం తెలంగాణ ప్రభుత్వానికి, హెచ్ఎండీఏకు భారీ ఆదాయాన్ని అందించడమే కాకుండా, నగర రియల్ ఎస్టేట్ భవిష్యత్తుపై పెట్టుబడిదారులలో ఉన్న విశ్వాసాన్ని దృవీకరించింది.

రికార్డు బ్రేకింగ్ వేలం వివరాలు

హెచ్ఎండీఏ ఈ వేలానికి ఎకరం భూమికి రూ.99 కోట్లుగా ప్రారంభ ధరను నిర్ణయించింది. అయితే కోకాపేట ప్రాంతం ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉండటం.. అద్భుతమైన మౌలిక సదుపాయాలు కలిగి ఉండటంతో రియల్ ఎస్టేట్ దిగ్గజాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఈ పోటీ కారణంగా ధరలు ఆరంభ ధరను సుమారు 52 శాతం మేర అధిగమించాయి. ఈ వేలంలో రెండు ప్లాట్లు అత్యధికంగా ధర పలికాయి. ప్లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలు.. ప్రతి ఎకరం రూ.151.25 కోట్లు పలికింది. లక్ష్మీనారాయణ కంపెనీ కొనుగోలు చేసింది. ఇక ప్లాట్ నెంబర్ 16లోని 5.03 ఎకరాలు ప్రతి ఎకరం రూ.147.75 కోట్లు పలికింది. దీన్ని కొనుగోలు చేసింది గోద్రెజ్ ప్రాపర్టీస్. ఉదయం 11 గంటలకు మొదలైన ఈ తీవ్ర పోటీ వేలం ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఈ రెండు ప్లాట్లలోని మొత్తం 9.06 ఎకరాల విక్రయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఏకంగా రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది.

నియోపోలిస్‌లో తిరుగులేని డిమాండ్

కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్ కొద్ది కాలంలోనే విలువ పరంగా తిరుగులేని ఆస్తిగా మారింది. ఇటీవలి కాలంలో ఇక్కడ వరుసగా రికార్డు ధరలు నమోదవుతున్నాయి. పాత రికార్డు బద్దలైంది. ఈ నెల 24న జరిగిన మునుపటి వేలంలో 18వ ప్లాట్ ఎకరం భూమి రూ.137.25 కోట్లు పలికింది. ఇప్పుడు కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే తాజాగా ప్లాట్ నెంబర్ 15కు ఎకరం రూ.151.25 కోట్లు ధర పలకడం ద్వారా ఆ పాత రికార్డును అధిగమించింది. ఈ అసాధారణ వృద్ధి రియల్ ఎస్టేట్ రంగంలో పెద్ద సంచలనం సృష్టించింది. కోకాపేట అత్యంత వ్యూహాత్మక ప్రాంతంలో ఉంది. ఇది ఔటర్ రింగ్ రోడ్ కు అతి దగ్గరగా ఉండటం, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ హబ్‌లకు సామీప్యత కలిగి ఉండటం, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు ఉండటం దీని డిమాండ్‌ను అమాంతం పెంచాయి.

హెచ్ఎండీఏ ఆదాయానికి ఊతం: లక్ష్యం రూ.10,000 కోట్లు!

ఈ వేలం విజయంతో హెచ్ఎండీఏకు ఈ ఏడాదిలో లభించిన మొత్తం ఆదాయం భారీగా పెరిగింది. భవన అనుమతులు, లేఅవుట్ల దరఖాస్తులు పెరగడం ద్వారా ఇప్పటికే సంస్థకు రూ.1,000 కోట్లకు పైగా ఆదాయం లభించింది. ఈ తాజా వేలం ద్వారా లభించిన మొత్తాన్ని కలుపుకుంటే ఈ ఏడాది ఆదాయం మరింత పెరుగుతుంది. భవిష్యత్తులో మరిన్ని కీలక ప్రాంతాల్లో వేలాలు నిర్వహించడం ద్వారా భారీ ఆదాయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. రాబోయే వేలాలు చూస్తే.. డిసెంబరు 3న నియోపోలిస్‌లోని 19, 20 ప్లాట్లలోని 8 ఎకరాల వేలం వేయనున్నారు. డిసెంబరు 5న కోకాపేట్ గోల్డెన్ మైల్‌లోని 1.98 ఎకరాల వేలం వేయనున్నారు. భవిష్యత్తు ప్రైమ్ ఏరియాలు చూస్తే.. రాబోయే రోజుల్లో బైరాగిగూడ, చందానగర్, పుప్పాలగూడ, బాచుపల్లి, బౌరంపేట్, చెంగిచర్ల, సూరారం వంటి ఇతర ప్రైమ్ ఏరియాల్లో ఉన్న విలువైన ల్యాండ్ పార్సిళ్లను వేలం వేయనున్నారు. ఈ వేలాల ద్వారా సుమారు రూ.10,000 కోట్లకు పైగా ఆదాయం రానుందని హెచ్ఎండీఏ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఆదాయం నగరం యొక్క మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ఇతర ప్రభుత్వ పథకాలకు ఉపయోగపడనుంది.

జాతీయ స్థాయిలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ముద్ర

కోకాపేటలో నమోదైన ఈ తాజా రికార్డు ధరలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను జాతీయ స్థాయిలో మరో మెట్టు ఎక్కించాయి. సాంప్రదాయంగా ఉన్న మార్కెట్ ఇప్పుడు ఉన్నత స్థాయికి చేరిందని, ఇది స్థిరమైన అభివృద్ధికి, పెట్టుబడులకు హైదరాబాద్ ఎంత అనుకూలమైనదో తెలియజేస్తోందని రియల్ ఎస్టేట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య, నివాస సముదాయాల నిర్మాణానికి ఈ ప్రాంతంలో పెరుగుతున్న డిమాండ్, ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉంది.

# శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు సెలవు

తిరుమల, గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శృక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘ్‌గా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి. ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు దాదాపు మూడు నెలల పాటు శుభకార్యాలకు మంచిరోజులు లేవని తిరుమల పండితులు చెబుతున్నారు. శుక్రమౌఢ్యం వల్ల ఒక్క శుభముహూర్తం కూడా లేదని అన్నారు. శుభకార్యాలతో పాటు గృహ ప్రవేశాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలూ వంటివీ నిర్వహించడానికి అవకాశం లేదని సూచించారు. దీంతో దీనికి సంబంధించిన వ్యాపారాలపైనా ప్రభావం పడనుంది.

# సం‘గ్రామం’లో గెలిచేది బీసీలే!




హైదరాబాద్,దివంగత కాంగ్రెస్ నేత రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉండగా 1985లో ఒక మాట చెప్పారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే ప్రతి రూపాయిలో 15 పైసలు మాత్రమే అర్హులకు చేరుతున్నాయని, మిగతా 85 పైసలు అవినీతి, అధికార యంత్రాంగపు లోపభూయిష్ట విధానాల కారణంగా వృథా అయిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశంలో అట్టడుగు పేదవర్గాలు అధిక శాతం నివసించేది గ్రామాల్లోనే. రాజీవ్ గాంధీ ఆరోజు చేసిన ప్రకటన ఎంత ప్రాచుర్యం పొందిందంటే చివరకు సుప్రీంకోర్టు కూడా ఒక దశలో ఆధార్ కు సంబంధించిన ఒక తీర్పులో ఆయన ప్రకటనను ఉటంకిస్తూ కేంద్రం కేటాయించే నిధులు పేద ప్రజలకు చేరాల్సిన చారిత్రక అవసరం పారదర్శకంగా నెరవేరాలంటే ఆ నిధులు మధ్యలో గల్లంతయ్యే పరిస్థితి లేకుండా నేరుగా లబ్ధిదారుడికి అందే డీబీటీ విధానాన్ని సూచించింది. భారతదేశం గ్రామాల్లో ఉంటుందని కదా అంటాం. అటువంటి గ్రామాల్లో స్వపరిపాలన జరగాలనే మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కోరుకున్నారు. అందుకే గ్రామపంచాయతీలకు రాజకీయ ప్రమేయం లేని ఎన్నికలు జరుగుతుంటాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి, అక్కడ నివసించే పేదల సంక్షేమానికి పాటుపడే వారిని ఎన్నుకోవాలి. తెలంగాణరాష్ట్రంలో ప్రస్తుతం గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే పంచాయతీల గడువు ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న తరుణంలో కేంద్రంనుంచి గ్రామ పంచాయతీలకు రావలసిన దాదాపు 2,800 కోట్ల రూపాయల నిధులు ఇప్పుడయినా ఎన్నికలు జరపకపోతే రాకుండా పోతాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పక్షం ఆ విషయం చెబుతుండగా కొద్దిమంది ఎన్నికల నిలుపుదలను కోరుతూ కోర్టును ఆశ్రయించడం దుర్మార్గం. వెనుకబడిన తరగతుల ఛాంపియన్లమని చెప్పుకునేవారు కొందరు ఆ నిధులు పోతే పోయాయి తమ రిజర్వేషన్ల సంగతి తేలేదాకా ఎన్నికలు జరపడానికి వీల్లేదని ప్రకటనలు, హెచ్చరికలు చేయడం కూడా చూస్తున్నాం. 2019లో పంచాయతీ ఎన్నికలు జరిగాక ఆ ఐదేళ్ల కాలంలో గ్రామాలకు సక్రమంగా నిధులు అందక ప్రభుత్వ పెద్దల ఒత్తిడి కారణంగా తమ సొంత డబ్బు ఖర్చు చేసి అప్పులపాలై గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులలో ఆర్థిక ఒత్తిడి తట్టుకోలేక 60 మందికి పైగా ఆత్మహత్యలు చేసుకున్న విషయం ఇక్కడ ఒకసారి వీరికి గుర్తు చేయాలి. ఈ మాట్లాడుతున్న వారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కావాలంటే పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ జరగాలి కాబట్టి అక్కడ పోరాటం చేద్దామని, అక్కడి పెద్దల మీద ఒత్తిడి తెద్దామని ఆలోచించడం లేదు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని చట్టం చెబుతున్నది. మొత్తానికి రాజకీయ రణగొణ ధ్వని ఎక్కువైపోయింది పంచాయతీల ఎన్నికల నిర్వహణ విషయంలో. డిసెంబర్ ఆఖరులోగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు ప్రస్తుత ఎన్నికల నిలుపుదలను అంగీకరించలేమని స్పష్టంగా చెప్పేసింది కాబట్టి ఇక ఎన్నికలు ఆగే పరిస్థితి అయితే లేదు. నిన్న శనివారంతో మొదటి దశ నామినేషన్ల పర్వం కూడా ముగిసిపోయింది. ఎన్నికలు ఎలాగూ జరుగుతాయి కాబట్టి రాజకీయ పార్టీలన్నీ తమ శక్తియుక్తుల్ని గ్రామపంచాయతీలను కైవసం చేసుకునేందుకు ఉపయోగిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఏకగ్రీవాల తంతు కూడా మొదలైంది. గ్రామాభివృద్ధి పేరిట సర్పంచి పదవుల అమ్మకాలు రాజకీయ పక్షాల పరోక్ష మద్దతుతోనే జోరందుకున్నాయి. 2028లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో అధికారం కైవసం చేసుకోవాలంటే ప్రస్తుతం జరుగుతున్న పంచాయితీ ఎన్నికల్లోనూ, ఆ తర్వాత జరగబోయే మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు తదితర అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తమ బలం పెంచుకోవాల్సిన అవసరం అన్ని రాజకీయ పార్టీలకు ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, పదేళ్లు అధికారంలో ఉండి ప్రతిపక్ష స్థానంలోకి మారిన భారత రాష్ట్ర సమితి, ఎలాగైనా తెలంగాణలో బోణీ చేయాలని తహతహలాడిపోతున్న భారతీయ జనతా పార్టీల మధ్య ఈ సంకుల సమరం ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా మిగతా అన్ని కులాల కంటే అధికమన్న విషయం తెలిసిందే. అందుకే ఈ స్థానిక పోరు సందర్భంగా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ బీసీ రిజర్వేషన్లను అస్త్రంగా ప్రయోగిస్తున్నాయి. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు నిర్ణయిస్తూ తీర్మానం చేయడం, ఉత్తర్వులు జారీ చేయడం, గవర్నర్‌కు, కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీలకు తామే న్యాయం చేయగలమని చెప్పే విషయంలో ఒక అడుగు ముందున్నది. అయితే మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించడానికి వీలు లేకపోవడంతో కోర్టులు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టివేయడం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన కేంద్రం దగ్గర పెండింగ్ లో పడటం కాంగ్రెస్ కు కలిసి వచ్చిన అంశం. స్థానిక సంస్థలలో కొంత బలం పెంచుకుని, వచ్చే ఎన్నికల నాటికి తమ సత్తా చాటాలనుకునే భారతీయ జనతా పార్టీ మాత్రం అయోమయంలో పడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రంలో మాట్లాడుతున్న నేతలు, ఆందోళనలు సాగిస్తున్న వాళ్ళు కేంద్రాల్లో తామే అధికారంలో ఉన్నామన్న మాట మర్చిపోకూడదు కదా. వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం పోరాడిన నాయకుడిగా పేరు ఉండి, కొంతకాలం తెలుగుదేశం పార్టీతో ప్రయాణం చేసి, ఒక పర్యాయం ఆ పార్టీ శాసనసభ్యుడిగా ఉండి, తర్వాత వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడై ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోగానే రాజీనామా చేసి బిజెపిలో చేరి, ఆ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడైన ఆర్. కృష్ణయ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే తె లంగాణలో ఉద్యమాలు, ఆందోళనలు చేయడం కాదు.. ఢిల్లీలోని తన పార్టీ పెద్దల్ని ఒప్పించి పార్లమెంటులో రా జ్యాంగ సవరణ చేయిస్తే సరిపోతుంది కదా. ఇది కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డికి, సంజయ్ కి, ఆ పార్టీ తరపున లోక్‌సభకు ఎన్నికైన మిగిలిన ఆరుగురు పార్లమెంట్ స భ్యులకూ, ఇతర నాయకులకూ వర్తిస్తుంది. ఇటీవలే ము గిసిన జూబ్లీహిల్స్ శాసనసభస్థానం ఉపఎన్నిక కిషన్‌రెడ్డి లోక్‌సభస్థానం పరిధిలోనిదికాబట్టి దాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆయన మీద ఉండేది, అది జరగలేదు. ఇప్పుడివి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు కాబట్టి తన శక్తిని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఇటీవలే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితుడైన రామచంద్ర రావు మీద పడింది. బిజెపి పరిస్థితి ఇలా ఉంటే బీఆర్ఎస్ స్థితి వర్ణనాతీతం. వరుస ఓటములు, అగ్ర నాయకుడు క్రియాశీలకంగా లేని పరిస్థితి, వెలికి గురైన కుటుంబసభ్యురాలు సంధిస్తున్న అవినీతి అస్త్రాలు, పార్టీ శ్రేణుల్లో నిర్లిప్తత కలగలిసి ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇక బీసీల రిజర్వేషన్ల విషయంలో ఆ పార్టీ చేస్తున్న వాదనలో పస లేదు. బీసీ రిజర్వేషన్లు 17 శాతం ఇచ్చారని ప్రతిపక్షాలు, లేదు, లేదు.. గిరిజన గ్రామ పంచాయతీలను తీసేస్తే (అక్కడ రిజర్వేషన్లు వర్తించవు కాబట్టి) బీసీ రిజర్వేషన్లు 21.39 శాతం అని ప్రభుత్వపక్షం వాదిస్తున్నాయి. ఎనిమిది జిల్లాల్లో గతంలో కన్నా బీసీ రిజర్వేషన్లు పెరిగాయని అధికారిక అంచనా. తెలంగాణలో అధిక శాతం జనాభాగా ఉన్న వెనుకబడిన తరగతులను మచ్చిక చేసుకోవడానికి నానా అవస్థలూ పడుతున్న రాజకీయ పక్షాలు ఒక విషయం మర్చిపోతున్నాయి. అధికార కాంగ్రెస్ ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్లకంటే అధికంగానే బీసీలు తెలంగాణ గ్రామపంచాయతీలలో గెలుపొందుతున్నారన్నది వాస్తవం. రిజర్వేషన్లతో సంబంధం లేకుండా ఎక్కువ సంఖ్యలో కనీసం గ్రామపంచాయతీల సర్పంచులు, మండల పరిషత్‌లలో ఎంపీటీసీలవరకైతే అధిక సంఖ్యలో బీసీలు ఎన్నికవుతున్నారు.

# సంచారజాతుల సంక్షేమం గాలిలో దీపం



న్యూఢిల్లీ,దేశంలో ఆకాశాన్ని తాకే ఎత్తైన విగ్రహాలు నెలకొల్పడానికి అడవులను ఛిద్రం చేసి, పర్యావరణాన్ని భ్రష్టు పట్టించి వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, ఈ దేశ మూలవాసులైన వారి సంక్షేమం పూర్తిగా తుంగలో తొక్కింది. భారతదేశంలో దేశీయ భాషలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయి. సరైన నోటిఫైడ్ డీనోటిఫైడ్ కమ్యూనిటీల భాషలపై పరిశోధన ఇంకా నిర్వహించబడలేదు. అనేక దేశాల్లో రక్షణ కోసం అనేక నమూనాలు అందుబాటులో ఉన్నాయి. ఈ వర్గాలకు చెందిన భాషలు. భారతదేశం భాషాపరంగా ప్రసిద్ధి చెందింది సాంస్కృతిక వైవిధ్యం. అయితే అధికారిక గణాంకాలు లేవు. ఇప్పటివరకు ఎస్టీ/ఎస్ఎస్టీ/డిఎన్టీ కమ్యూనిటీల భాష మాట్లాడేవారికి సంబంధించినది. కొన్ని అంచనాల ప్రకారం ఎన్టీ/ ఎస్ఎన్టీకి చెందిన 198 సంఘాలు ఉన్నాయి. డిఎన్టీ కమ్యూనిటీలు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు మరియు ఇతర వాటిపై విస్తరించాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 59 సెక్షన్లు ఉన్నాయి, వారి స్వంత మాండలికాలతో ఎన్టీ/ఎస్ఎన్టీ/డిఎన్టీ సంఘాలు. ప్రతి సంఘం ఉంది విస్తారమైన జ్ఞానం, వారి ఔషధ అభ్యాసం, పర్యావరణ జ్ఞానం, వాతావరణ నమూనాలు, ఆధ్యాత్మిక వైఖరులు, కళాత్మక మరియు పౌరాణిక కథలు. వీరి కళలు ఇంతకుముందు జంగం కథలుగా ఈనాడు, బుర్రకథగా పిలువబడుతుంది. ఒకనాడు మత ప్రబోధానికి, దేశభక్తికి ప్రతిబింబంగా నిలబడిన జంగం కథా కళారూపం రాను రాను యాచనకు, ఉదర పోషణకూ ఉపయోగపడి తిరిగి ఈనాడు దేశభక్తిని ప్రబోధిస్తూ, ప్రజా సమస్యలను చిత్రిస్తున్నది. జంగం కథలు చెప్పే వారిని బుడిగె జంగాలని పిలుస్తారు. బుడికెను కంచుతో గానీ ఇత్తడితో గానీ తయారు చేస్తారు. గుమ్మెట కు ఒక వైపు బెత్తపు చత్రాన్ని బిగించి, తోలుతో మూస్తారు. రెండో పక్కన కూజామూతిలాగా, అనాచ్ఛాతీతంగా వుంటుంది. కథకునికి ఇరు ప్రక్కల వున్న వంతగాళ్ళు ఒక్కొక్కరూ తమ గుమ్మెటను చంకకు తగిలించుకుంటారు. కుడి చేతివ్రేళ్ళతో, చర్మము పైన వాయిస్తూ రెండో ప్రక్క మూస్తూ గుంభనగా శబ్దాన్ని తెప్పిస్తారు. కథ చెప్పె బుడిగె జంగం నిలువుటంగీ తొడిగి, తలపాగా చుట్టి, కాళ్ళకు గజ్జెలు, మువ్వలు కట్టుకుని, భుజం మీద తంబురాను ధరించి, చేతి వేలికి అందెలు తొడిగి, వాటిని తంబురాకు తట్టుతూ రెండో చేతితో తంబురా తీగను మీటుతూ కథను ప్రారంభిస్తారు. కథకునికి వంతలుగా వున్న వారు గుమ్మెటలు ధరించి కథకునికి పంతపాడుతూ, పాట వరుస ననుసరించి గుమ్మెటలను వాయిస్తూ మధ్య మధ్య హాస్యగాడు చలోక్తులతో హాస్యాన్ని కుమ్మరిస్తూ, ప్రేక్షకుల్ని నవ్విస్తూ వారి మెప్పు పొందుతాడు. ఆంధ్రప్రదేశ్లోని షెడ్యూల్ తెగలు, సంచార డీనోటిఫైడ్ తెగలు ప్రధానమైనవి వారు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి. జటాపు, కొండ దొర, మూక దొర, మన్నె దొర, సవర, గదబ, చెంచు, కోయ, గొంది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ఆదిమ గిరిజన సమూహాలు ఉన్నాయి. దాసరి, ఎరుకల, యానాది, సుగాలి, కొరవ, కొరచ, కైకై నక్కలా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని డినోటిఫైడ్ తెగలు. ఇంకా, వడ్డెర, పాముల, నిర్షికారి, బుడబుక్కల, మందుల, పూసల, గంగి, రెడ్డుల, బోయ, దొమ్మర, జోగి సంచార పాక్షిక సంచార తెగలలో కొన్ని. సాంప్రదాయ అంటరానితనం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా అత్యంత సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనానికి గురికావడం ప్రధాన అర్హత కలిగిన షెడ్యూల్ కులాల్లో ఇంకా అణగారిన, ఏమాత్రం గుర్తింపు లేని జంగమ దేవర, దక్కలి, కిన్నెర జోగులు, బేడ బుడగ జంగాల కులాలు నేడు కనుమరుగై పోతున్నాయి. జంగమోళ్లు వీరిని జంగం దేవర అని కూడ అంటారు. వీరు శివ భక్తులు. నొసటన వీభూతి ధరించి చేతిలో పెద్ద గంట పట్టుకొని వాయిస్తూ సంక్రాంతి సందర్భంగా ఆ నెల అంతా తెల్లవారు జామున వీదుల్లో తిరుగుతు శివ కీర్తనలు చేస్తూ, ఆ రోజు తిథి, వార, నక్షత్ర పలాలను తెలిపి తెల్లవారాక ప్రతి ఇంటికి వచ్చి సంభావన తీసుకునే వారు. అప్పటికే వీరు అంతిమ దిశలో వుండే వారు. వీరు అంతరించి చాల కాలమే అయింది. జంగం వారి జనాభా అతి తక్కువ. ముఖ్యంగా వీరు శివ భక్తులు. వీర భద్రుని ఆలయాల్లో పూజారులు వీరే వుంటారు. గతంలో వీరు కొన్ని పల్లెలను తమలో తమకు కేటాయించుకొని ఆ పల్లెల్లో కార్తీక మాస నెలంతా తెల్లవారు జామున తిరిగుతూ గంట వాయిస్తూ, శివనామ స్తుతి చేస్తూ తిథి, వార, నక్షత్రాలను చెప్పి, తెల్లవారి ప్రతి ఇంటి ఆసామి వద్ద సంబావన పొందుతారు. ఇలా తిరిగే వారిని జంగం దేవర అని అంటారు. వీరు శుభాశుభాలు చెప్పుతారు. వీరికి సమాజంలో బ్రాహ్మణుల తరువాత గౌరవ స్థానం వీరిదే. వీరి వేష ధారణ కూడా గౌరవప్రదంగా వుంటుంది. కాషాయ వస్త్రాలు ధరించి, తలపాగా కట్టి, భుజాన కావడి లేదా జోలే, ఒక చేతిలో గంట, రెండో చేతిలో శంఖం ఉంటుంది. శివ స్తుతి చేస్తూ గంట వాయిస్తూ, మధ్య మధ్యలో శంఖాన్ని పూర్తిస్తారు. వీరిని పల్లె ప్రజలు శుభప్రదంగా భావించేవారు. వీరు కుల వృత్తి ఏనాడో మంటగలిసింది. ఎక్కడో కొందరు మిగిలిన వారు తమ పూర్వీకులు నేర్పిన విద్య భిక్షాటనకు ఉపయోగించుకుని జీవనం సాగిస్తున్నారు.

# ఇలా మార్చబోతున్నారా?

హైదరాబాద్,20 ఏళ్లలో నగరం విస్తరించిన తీరు చూస్తే ఇది కేవలం భౌగోళిక వృద్ధి కాదు పరిపాలన, జనసాంద్రత, మౌలిక సదుపాయాలు, వనరుల నిర్వహణ అన్నింటి మీద ప్రభావం చూపిన పరిణామం. ఇలాంటి సమయంలో మరోసారి ‘బృహత్ హైదరాబాద్’ ప్రణాళిక ప్రభుత్వ మెజ్‌పైకి రావడం సహజమే. ఈసారి మాత్రం మార్పులు మరింత పెద్దవి, మరింత వ్యవస్థాత్మకమైనవి, మరింత దీర్ఘకాల ప్రభావంతో కూడినవిగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే గ్రేటర్‌లోకి 27 పట్టణ స్థానిక సంస్థలను కలపాలని మంత్రివర్గ ఆమోదం పొందింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1న అధికారికంగా ఆర్డినెన్స్ విడుదల కానుంది. అంటే హైదరాబాద్ నగర విస్తీర్ణం, పరిపాలనా వ్యవస్థ, నిర్మాణం అన్నీ తిరిగి రూపుదిద్దుకోబోతున్నాయి. ఈ ప్రక్రియ మనకు 2007ను గుర్తు చేస్తుంది. ఎంసీహెచ్ నుంచి జీహెచ్ఎంసీగా నగరం భారీగా విస్తరించింది అదే సంవత్సరం. ఆ విస్తరణ ఎలా నగర చరిత్రలో కీలకమైన మలుపు అయితే, ఇదీ అంతేనన్న సంకేతాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మరోసారి భారీ విస్తరణ

ప్రస్తుతం విలీన జాబితాలో 20 మున్సిపాలిటీలు, 7 నగరపాలక సంస్థలు ఉన్నాయి. వీటి విలీనంపై జీహెచ్ఎంసీ అధికారులు సీజీజీతో కలిసి ఇప్పటికే ప్రక్రియను సిద్ధం చేశారు. విలీనంతోపాటు పరిపాలనా మార్పులు వెంటనే అమల్లోకి వస్తాయి. విలీన ప్రాంతాలన్నీ గ్రేటర్ కమిషనర్ ఆధీనంలోకి మారుతాయి. 1955 జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం పరిపాలన కొనసాగుతుంది. 2007లో జరిగిన విలీనం విశాల నగరానికి ఒక కొత్త రూపు తీసుకువచ్చింది. ఎంసీహెచ్ పరిధి 172 చదరపు కిమీ నుంచి 650 చదరపు కిమీకి మారింది. అప్పటి 12 మున్సిపాలిటీలను కలపడం వల్ల జోన్ల సంఖ్య 5 నుంచి 6కు, సర్కిళ్లు 7 నుంచి 18కు తర్వాత 30కి పెరిగాయి. నగర పాలన కొత్త దిశలో నడిచింది. ఇప్పుడు జరుగబోయే కొత్త విలీనంతో నగర పరిమాణం, పరిపాలన మరింత విస్తరించనుంది.

గ్రేటర్‌లోకి 57 సర్కిళ్లు..

ప్రస్తుతం జీహెచ్ఎంసీలో 30 సర్కిళ్లు ఉన్నాయి. కొత్తగా చేరే 27 సర్కిళ్లతో వాటి సంఖ్య 57కు చేరుతుంది. ఇవన్నీ ప్రస్తుతం ఉన్న ఆరు జోన్లకే అనుసంధానమవుతాయి. రెండు నెలల తర్వాత జోన్ల సంఖ్య పెరగడం కూడా సాధ్యమే. పెద్ద నగరాల్లో పరిపాలన వ్యవస్థ ఎంత వైవిధ్యంగా ఉండాలన్నదానిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు కాని ఈసారి నిర్ణయాలు వేగంగా తీసుకోబోతున్నాయన్న భావన స్పష్టంగా ఉంది. సీజీజీ నివేదిక ఈ విషయాల్లో కీలక పాత్ర కానుంది. నగర పరిమాణం పెరగడం వల్ల అవసరమయ్యే అధికారులు, వారి హోదాలు, బాధ్యతలు, విభాగాల నిర్మాణంతో పాటు అన్ని విషయాల్లో మార్గదర్శకాలు త్వరలో ప్రభుత్వం పొందబోతోంది.

ఒకే నగరమా? లేక విభజననా?

ఈ విలీనం తర్వాత వచ్చిన పెద్ద చర్చ ఇదే భవిష్యత్ బృహత్ హైదరాబాద్ ఒకే నగరంగా కొనసాగాలా? లేక రెండు, మూడు నగరపాలక సంస్థలుగా విభజించాలా? అనేది.

విభజనకు అనుకూలంగా చెప్పబడుతున్న కారణాలు:

–విస్తరించిన భౌగోళిక పరిమాణంలో సమర్థవంతమైన పరిపాలన
–ప్రాంతీయ అవసరాల ఆధారంగా మెరుగైన సేవలు
–జనసాంద్రత, వనరుల సమాన పంపిణీ
–ఒకే నగరంగా ఉంచాలని భావిస్తున్నవారి వాదన
–ఒకే పరిపాలనతో సమగ్ర అభివృద్ధి
–సమన్వయంతో ఉన్న మౌలిక వసతుల ప్రణాళిక
–మెగా సిటీలకు అవసరమయ్యే సమగ్రత

సీఎం రేవంత్ రెడ్డి ఈ రెండు ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాబట్టి ఈ నిర్ణయం కేవలం పరిపాలనా మార్పు కాదు.. రాజకీయ, నగరాభివృద్ధి, దీర్ఘకాల ప్రణాళికతో పాటు అన్నింటినీ ప్రభావితం చేసేది.

ఇప్పుడు గ్రేటర్ విస్తరణ అవసరం?

దేశంలో పట్టణాలను పరిశీలిస్తే హైదరాబాద్ వేగంగా పెరిగిన నగరాల్లో ఒకటి. ఐటీ, ఔషధ, కమర్షియల్ రంగాల్లో వ్యాపారాలు విస్తరించడంతో నగర పరిసరాలు కూడా వేగంగా మారుతున్నాయి. శివారు ప్రాంతాలు నగర జీవనశైలిలో భాగమవుతున్నాయి. మౌలిక సదుపాయాల విస్తరణ అవసరం పెరుగుతోంది. పట్టణీకరణ శాతం పెరిగి, పరిసర గ్రామాలన్నీ పక్క నగరాల్లా మారుతున్నాయి. మున్సిపాలిటీలకు అవసరమైన వనరులు, సిబ్బంది తక్కువగా ఉండడం వల్ల సేవలు నాణ్యత కోల్పోతున్నాయి. ఈ నేపథ్యంలో పెద్ద నిర్ణయం అవసరమైంది.

బృహత్ హైదరాబాద్ మరోసారి రూపుదిద్దుకోబోతోంది

డిసెంబర్ 1తో విలీనం ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైతే హైదరాబాద్ మళ్లీ ఒక కొత్త పరిపాలనా పటం రూపుదిద్దుకుంటోంది. నగరాభివృద్ధి, మౌలిక వసతులు, సేవల నాణ్యత అన్నింటిపై దీర్ఘకాల ప్రభావం ఉండబోతోంది.

# టీడీపీ కీలక నిర్ణయం ..!

అమరావతి,ఒకరు కాదు .. ఇద్దరు కాదు.. ఏకంగా 25 మంది ఎమ్మెల్యేలపై టీడీపీ దృష్టి పెట్టింది. సదరు నేతలు ఏం చేస్తున్నారు? ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు? అనే విషయాలపై ప్రత్యేకంగా ఆరా తీస్తోంది. అంతేకాదు.. జిల్లా ఇంచార్జ్‌లు, నియోజకవర్గ బాధ్యులకు, ఇంచార్జ్ మంత్రులకు కూడా కొన్ని కొన్ని బాధ్య తలు అప్పగించారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కృష్ణా సహా పలుజిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. సదరు ఎమ్మెల్యేలపై డేగకన్ను సారించారని తెలిసింది.

ఎందుకు?

ప్రధానంగా 4 విషయాలకు సంబంధించి టీడీపీ నేతలపై అధిష్టానం అసంతృప్తితో ఉంది. ఆయా విష యాలపై చంద్రబాబు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. నాయకులు తమను తాము సరిదిద్దు కోవాలని కూడా చెబుతున్నారు. అయితే.. ఇంకా 25 మంది ఎమ్మెల్యేలు..తమను తాము నియంత్రించుకునే విష యంలోను, తమను తాము సరిదిద్దుకునే విషయంలోనూ ఎక్కడా ముందుకు రావడం లేదు. దీంతో ఆయా ఎమ్మెల్యేల విషయంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

ఇవీ అంశాలు..

1) ప్రజల మధ్య లేకపోవడం: ఎమ్మెల్యేలు ప్రజల మధ్య ఉండాలని పార్టీ అధినేత చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ప్రజాదర్బార్‌లు నిర్వహించి.. సమస్యలు తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు. కానీ, ఇప్పటికీ చాలా మంది ఆ పనిచేయడం లేదు.

2) 1వ తారీకు ఇచ్చే పింఛను కార్యక్రమం: ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. అయితే.. కొందరు ఎమ్మెల్యేలు పెద్దగా ఈ విషయంలో జోక్యం చేసుకోవడం లేదు. ఫలి తంగా సచివాలయ సిబ్బందిమాత్రమే ఇంటింటికీ వెళ్లి ఇస్తున్నారు. దీనివల్ల ప్రజలతో కనెక్ట్ కావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

3) స్థానికంగా లేకపోవడం: కొందరు ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో ఉండడం లేదు. ఈ విష యాన్ని సీఎం చంద్రబాబు ఇటీవల కూడా చెప్పారు. నియోజకవర్గాలను వదిలేసి.. హైదరాబాద్‌లో తిష్ఠ వేస్తున్నారని.. ఇది సరైన విధానం కాదని ఆయన హెచ్చరించారు.

4) వ్యాపారాలు: కొందరు ఎమ్మెల్యేలు.. వ్యాపారాలు, వ్యవహారాల్లోనే తీరిక

# వైసీపీని నిద్ర పట్టనివ్వని పవన్ వ్యూహం!



అమరావతి,పవన్ కళ్యాణ్ ఒక వ్యూహం ప్రకారం అడుగులు వేస్తున్నారు. అది స్పష్టంగా తెలుస్తుంది కూడా. ఒకవైపు తన శాఖల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల విధ్వంసాలను బయటకు తెస్తున్నారు. ఏకకాలంలో అభివృద్ధి, వైసిపి వైఫల్యాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తున్నారు. మొన్న మధ్యన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణ వ్యవహారం పవన్ బయట పెట్టిన తర్వాత ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. తాజాగా పల్లె పండుగ 2.0 ప్రారంభం కావడంతో పల్లెల్లో సందడి నెలకొంది. ఏకకాలంలో పవన్ వ్యూహం తెలియక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సతమతం అవుతోంది. పవన్ విషయంలో ఎలా ముందుకెళ్లాలో తెలియక మల్లగుల్లాలు పడుతోంది. పవన్ వ్యూహాత్మక శైలి విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తుంది.

ముగ్గురు నేతలు చెరో బాధ్యతలు..

కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. సీఎం చంద్రబాబు పాలనపై పూర్తిగా దృష్టిపెట్టారు. లోకేష్ విదేశీ పెట్టుబడులపై ఫోకస్ చేశారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నారు. వాటి జోలికి పవన్ కళ్యాణ్ పోవడం లేదు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి సంబంధించి పవన్ కళ్యాణ్ పూర్తి స్వేచ్ఛ తో పనిచేస్తున్నారు. అటవీ శాఖతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై పవన్ తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు. అంటే కచ్చితంగా దీని వెనుక వ్యూహం ఉంటుంది. వ్యూహం ప్రకారమే ఆ ముగ్గురు నేతలు ముందుకెళు తున్నారు. రాజకీయంగా అవసరమైన ప్రతిసారి పవన్ వచ్చి బయట మాట్లాడుతున్నారు. అందులో భాగంగా పెద్దిరెడ్డి లాంటి పెద్ద నేత విషయంలో పవన్ చెప్పేసరికి ప్రజల్లోకి వెళ్ళింది. అదే చంద్రబాబు చెబితే దశాబ్దాల వైరం వారి మధ్య ఉండడంతో కావాలనే చెప్పారని ప్రత్యర్థులు ఆరోపించేవారు.

ఆ మాట వెనుక మర్మం ఏంటి?

మరో 15 ఏళ్ల పాటు ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంటుందని పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతున్నారు. ఆ మాట వెనుక ఉన్న మర్మం ఏమిటో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలియడం లేదు. 15 ఏళ్ల పాటు చంద్రబాబు సీఎం గా కొనసాగుతారా? లేకుంటే పవన్ పదవి చేపడతారా? అనేది తెలియక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్ఫ్యూజన్లో ఉంది. మరో విడత చంద్రబాబు పదవి చేపట్టేందుకు డోకా లేదు. ఆ తరువాత ఆయన ఆరోగ్యంతో పాటు వయసు సహకరిస్తుందా లేదా అన్నది ఒక అనుమానం. మరోవైపు పవన్ విషయంలో టిడిపి అనుకూల మీడియా వైఖరి సైతం మారడం లేదు. అలాగని పతాక స్థాయిలో ప్రచారం కల్పించడం లేదు. అసలు కూటమిలో ఏం జరుగుతుందని అనుమానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెంటాడుతూనే ఉంది. ఆపై గుట్టు ఆ ముగ్గురు నేతల మధ్య ఉంది. అస్మదీయులకు ప్రయోగిస్తామంటే కుదరని పని కూడా. కూటమి వ్యూహం తెలియక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పడుతున్న బాధ అంతా ఇంతా కాదు కూడా. అయితే ప్రధానంగా డిప్యూటీ సీఎం పవన్ వ్యూహం తెలియక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు నిద్ర కూడా కరువవుతోంది.

# పంచాయతీ పోరు: బీజేపీకి షాకిచ్చిన కల్వకుర్తి!

హైదరాబాద్,తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో బలం పుంజుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. అయితే.. కీలకమైన నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. ఇక్కడి బీజేపీ సానుభూతిపరులు, ఆ పార్టీ క్షేత్రస్థాయినాయకులు మూకుమ్మడిగా ఆదివారం బీఆర్ ఎస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. మాజీ మంత్రి, బీఆర్ ఎస్ కీలక నాయకుడు హరీష్‌రావు నేతృత్వంలో సుమారు 60 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ ఎస్‌లో చేరారు.

కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నేతృత్వంలో ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌కు వచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు.. బీఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని సాదరంగా ఆహ్వానించిన హరీష్‌రావు.. పార్టీ కోసం పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసిన వారికి కేసీఆర్ పదవులు కూడా ఇవ్వనున్నారని భరోసా కల్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని.. హరీష్‌రావు విమర్శించారు.

స్థానికంపై ప్రభావమెంత?

క్షేత్రస్థాయిలో నాయకులు.. బీజేపీని వీడిపోవడంతో ఆ పార్టీపై ప్రభావం పడుతుందని పరిశీలకులు చెబు తున్నారు. ఇదేసమయంలో బీఆర్ ఎస్



పుంజుకుంటుందని అంటున్నారు. అయితే.. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ నుంచి చేరికలు ఆశిస్తున్న బీఆర్ ఎస్‌కు ఆ పార్టీ నుంచి కాకుండా.. బీజేపీ నుంచి నాయకులు, కార్య కర్తలు రావడం గమనార్హం. అయితే.. ఎవరు వచ్చినా.. చేర్చుకునేందుకు తాము సిద్ధమేనని ఇటీవల కేటీఆర్ ప్రకటించిన విషయం గమనార్హం. ఇక, కల్వకుర్తిలో జరిగిన తాజా చేరికలపై బీజేపీ నాయకులు మౌనంగా ఉన్నారు.

# కూటమి అభివృద్ధి మండళ్ళు ....బంపర్ ఆఫర్ మరి



అమరావతి,ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రాంతీయ అభివృద్ధి మండళ్ళు ఉండేవి. ఆనాడు ఇరవై మూడు జిల్లాలను ప్రాంతాల వారీగా విభజించి అభివృద్ధి మండళ్లు ఏర్పాటు చేసింది. అలా నాలుగైదు జిల్లాలను కలిపి ఏర్పాటు చేసే ఎలె అభివృద్ధి మండళ్ళకు చైర్మన్లుగా కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ సీనియర్లను నియమించి వారికి ఒక హోదా గౌరవం ఇచ్చేది. అలా వారిని కూడా మంత్రులతో సమానంగా చూస్తూ ఒక రకంగా పదవుల విషయంలో సమ న్యాయం చేసేది.

వైసీపీ హయాంలోనూ :

ఇక వైసీపీ విషయం తీసుకుంటే వికేంద్రీకరణ మీద తెగ ముచ్చట ఆ పార్టీది అన్నది తెలిసిందే. ఏ పార్టీకి లేని విధంగా రీజనల్ కో ఆర్డినేటర్ల వ్యవస్థ వైసీపీకి ఉంది. అదే విధంగా వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక సందర్భంలో ప్రాంతీయ అభివృద్ధి మండళ్ళను ఏర్పాటు చేయాలని సీరియస్ గానే ఆలోచించింది అని ప్రచారం సాగింది. ఎందుకంటే మంత్రులు కావాలని వైసీపీ హయాంలో చాలా మంది ఆశలు పెంచుకున్నారు. రెండు విడతలుగా మంత్రి పదవులు తీసుకున్నా మొత్తంగా 45 మంది దాకానే అవకాశాలు దక్కాయి. దానిని మించి ఎంతో మంది ఆశావహులు ఉండడంతో వారిని అకామిడేట్ చేసేందుకు అభివృద్ధి మండలను తీసుకుని వచ్చి కేబినెట్ హోదా ఇవ్వాలని భావించింది అని అపుడు అనుకున్నారు. కానీ దాని వల్ల అధికార కేంద్రాలు ఎక్కువై వర్గ పోరు ఇంకా హెచ్చి ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు వస్తాయని పాలన విషయంలో సైతం ఇక్కట్లు వస్తాయని భావించి విరమించుకున్నారు అని ప్రచారం సాగింది.

టీడీపీ కూటమి తీరు :

ఇదిలా ఉంటే టీడీపీ కూటమి ప్రాంతీయ అభివృద్ధి మండళ్ళకు సృష్టి చేస్తుందా అన్నది చర్చగా ఉంది. దానికి నాందిగా ప్రస్తుతం ఏపీవ్యాప్తంగా మూడు జోన్లుగా ఏపీని విభజించడం దానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయడాన్ని చూస్తున్నారు ఏపీలో మొత్తం జిల్లాలను మూడు జోన్లుగా చేశారు. విశాఖ జోన్ లో తొమ్మిది జిల్లాలు అమరావతి జోన్ లో మరో ఎనిమిది జిల్లాలు, రాయలసీమ జోన్ లో తొమ్మిది జిల్లాలు ఉన్నాయి. ఈ విధంగా చేస్తూ విశాఖ జోన్ కి సీఈఓగా సీనియర్ ఐఏఎస్ అధికారి యువరాజ్, అలాగే అమరావతికి మీనా, రాయలసీమకు క్రిష్ణబాబు వ్యవహరిస్తారు. ఈ మేరకు వారి నియామకాలని ఆమోదించారు. రాష్ట్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీకి ముఖ్యమంత్రి చైర్మన్ గా ఉ ంటారు. ఎకనామిక్ జోన్లుగా వీటిని చెబుతున్నారు ఇక ప్రత్యేక బోర్డులను కూడా నియమిస్తారు అని అంటున్నారు.

అధికారులతోనేనా :

ఇదంతా అధికారుల నియామకంతోనే ఉంది. అయితే ప్రజా ప్రతినిధులు ఇందులో ఉంటారని అంటున్నారు. మరి వారంతా మెంబర్లుగా ఉంటారా లేక వేరే విధంగా వారికి చోటిస్తారా అన్నది చూడాల్సి ఉంది. ఇక సీఈఓలుగా ఐఏఎస్లు ఉన్న ఈ జోన్లలో చైర్మన్లు ఉంటారా ఉంటే కనుక ఆ పదవులు రాజకీయ నేతలకే అప్పగిస్తారా అన్నది తేలాల్సి ఉంది. అదే కనుక జరిగితే మరింతమందికి కీలక పదవులు దక్కినట్లే. ఒక విధంగా బంపర్ ఆఫర్ కూడా వారికి దక్కినట్లే అని అంటున్నారు. అయితే ఈ జోన్ల ఏర్పాటు ఏపీని మూడు ప్రాంతాలలో సమగ్రమైన అభివృద్ధి దిశగా నడిపించడం కోసం అన్నది ఉద్దేశ్యంగా ఉంది. చూడాలి మరి రానున్న రోజులలో వీటి పూర్తి వివరాలు ఏ విధంగా ఉంటాయో.

# నకిలీ మద్యం కేసులో కీలక నిందితుడు ఎప్పటికీ దొరకరా?

అమరావతి,అధికార అండ వుంటే, ఎన్ని నేరాలు చేసినా చట్టానికి పట్టుబడరు. అధికారంలో ఉన్నోళ్లకు చట్టం చుట్టమని మరోసారి కూటమి పాలనలో రుజువైంది. నకిలీ మద్యం తయారీ కేసులో కీలక నిందితుడు, తంబళ్లపల్లె టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి మినహా, మిగిలిన వారంతా దాదాపు దొరికినట్లే. అసలు నకిలీ మద్యం తయారీతో సంబంధమే లేదని విజయవాడ కనకదుర్గమ్మ వారి సాక్షిగా భార్య, పిల్లలతో కలిసి సత్య ప్రమాణం చేసిన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను విడిచిపెట్టలేదు.నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు వాంగ్మూలం మేరకు జోగి బ్రదర్స్‌ను అరెస్ట్ చేయడంతో పాటు నాలుగైదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. విచారణలో తమకేమీ తెలియదని చెప్పినట్టు ప్రభుత్వ అనుకూల పత్రిక రాసుకొచ్చింది.ఈ నేపథ్యంలో తాజాగా నకిలీ మద్యం కేసులో 14వ నిందితుడైన తలారి రంగయ్యను కూడా ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామానికి చెందిన తలారి రంగయ్య నకిలీ మద్యం సీసాలపై అతికించే లేబుళ్ల డిజైన్ చేశారనే కారణంతో అరెస్ట్ చేశారు. లేబుళ్లు తయారు చేసిన వ్యక్తిని విడిచిపెట్టని ఎక్సైజ్ పోలీసులు,,,, నకిలీ మద్యం తయారీ కేసులో కీలక నిందితుడైన జయచంద్రారెడ్డిని మాత్రం పట్టుకోలేక పోతుండడం విచిత్రంగా వుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్దన్‌రావు, అతని సోదరుడు, అలాగే జోగి బ్రదర్స్, ఇతరుల్ని పలుమార్లు అరెస్ట్ చేసిన పోలీసులకు , ఎందుకనో జయచంద్రారెడ్డి మాత్రం పట్టుబడడం లేదు. నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో జయచంద్రారెడ్డిని మరిచిపోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు కనిపిస్తోందనే చర్చకు తెరలేచింది. నకిలీ మద్యం తయారీలో టీడీపీ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి, ఆయన డ్రైవర్, పీఏ, అలాగే



మరో నాయకుడు సురేంద్ర నాయుడి పాత్ర వుందనే సంగతి తెలిసిందే.అందుకే జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడిని టీడీపీ నుంచి సస్పెండ్ చేశారు. సురేంద్రనాయుడిని కూడా అరెస్ట్ చేయకపోతే బాగుండదనే ఉద్దేశంతో, ఆ తంతు పూర్తి చేశారు. అసలు సంబంధమే లేదన్న ప్రత్యర్థి పార్టీ నాయకుల్ని అరెస్ట్ చేసి, వారి చుట్టూ ప్రభుత్వం, అనుకూల మీడియా కథ నడుపుతోంది.ఈ లోపు నకిలీ మద్యం తయారీలో అసలు టీడీపీ నాయకుల ప్రమేయాన్ని మరిచిపోయి, ఇదంతా వైసీపీ నాయకులే చేశారని జనం ఒక నిర్ణయానికి రావాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉందనే విమర్శను కొట్టి పారేయలేం. నకిలీ మద్యం తయారీ విచారణ గమనిస్తే, కీలక నిందితుడైన జయచంద్రారెడ్డి ఎప్పటికీ దొరికే అవకాశం లేదంటున్నారు. ఏది ఏమైనా అధికారం చేతిలో వుంటే, ఏమైనా చేయొచ్చని, కటకటాలపాలు కాకుండా తప్పించుకోవచ్చనే చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది.

# నిబంధనలు ఏంటో తెలీదా కవితా?

హైదరాబాద్,బీఆర్ఎస్ నుంచి బయటివచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం, ఉ ద్యమకారులు, బీసీలు అంటూ తెలంగాణ మొత్తం తిరుగుతూ ఇన్ని రోజులు అధికారం పంచుకున్న నేతలపై విమర్శలు చేస్తూ వస్తున్న ఎమ్మెల్సీ కవిత తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ ట్వీట్ చేసింది.ప్రభుత్వం సొమ్ముతో ప్రచారమా?? ఎన్నికలు గ్రామాల్లో ఉంటే జిల్లా కేంద్రాలకు వెళ్లి ముఖ్యమంత్రి గారు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారట!! అక్కడికి జిల్లా ప్రజలందరినీ ప్రభుత్వం సొమ్ముతో తరలించి తమ సందేశం ఇస్తారట!!! ఇది ముమ్మాటికి ఎన్నికల నిబంధనను ఉల్లంఘించటమే!! ఎన్నికల కమిషన్ ఈ విషయంలో జోక్యం చేసుకుని, ముఖ్య మంత్రి గారి పర్యటనను నిలిపివేయాలి!! అంటూ ట్వీట్ చేసింది.గ్రామాల్లో ఎన్నికలు ఉంటే సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రాలకు ఎలా వెళ్తారంటూ పెద్ద ప్రశ్ననే వేసింది. ఎంపీ, ఎమ్మెల్సీగా, గత ప్రభుత్వంలో పెత్తనం చెలాయించిన కవితకు ఎన్నికల నిబంధనలు తెలియకుండానే ప్రశ్నిస్తున్నారా అనే ప్రశ్న వస్తోంది. ఎక్కడైనా ఎన్నికల కోడ్ ఉ ంటే ఆ పరిసరాల్లో నిబంధనలకు ఉల్లంఘించి ప్రచారం చేస్తే తప్పు. అంతే తప్ప గ్రామాల్లో ఎన్నికలు జరిగితే జిల్లా కేంద్రాల్లోకి వెళ్లకూడదు అనే నిబంధన ఎక్కడ ఉందో ఆమెకే తెలియాలి.ఏదైనా నియోజకవర్గంలో ఎన్నిక జరిగితే రాష్ట్రం



మొత్తం ఎన్నికల కోడ్ ఉండాలనే ఆలోచనతో కవిత ఉన్నట్లు ఉందని కొందరు సెటైర్లు వేస్తున్నారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి అనుకుంటే పార్టీ తరఫున తమకు ఇష్టం వచ్చిన వారి కోసం ప్రచారం కూడా చేసుకోవచ్చు అనే విషయం తెలియనట్లు ఉంది. ప్రభుత్వ నిధులు వాడకుండా పార్టీ నిధులతో ఎన్నికల ప్రచారంలో పాల్గొనవచ్చు అనే విషయం తెలిసి కూడా ఏదో విమర్శించాలనీ విమర్శలు చేస్తే జనాల్లో నవ్వులపాలు అవుతారనే విషయం గుర్తించుకోవాలి.

# భారత జనాభాలో 2080 నాటికి స్థిరత్వం..



న్యూఢిల్లీ: భారత దేశ జనాభా 2080 నాటికి 180–190 కోట్ల వద్ద స్థిరపడవచ్చు. రీప్లేస్‌మెంట్ లెవెల్ (పునఃభర్తీ స్థాయి) కన్నా తక్కువకు సంతానోత్పత్తి రేట్లు నిలకడగా పతనమవుతుండటమే ఇందుకు కారణం. ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్ తాజా అధ్యయనం ఈ వివరాలను వెల్లడించింది. ఐఎస్‌పీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం, 20 ఏళ్ల నుంచి జననాల రేట్లు బాగా తగ్గిపోతున్నాయి. 2000వ సంవత్సరంలో టోటల్ ఫెర్టిలిటీ రేటు 3.5 కాగా, నేడు అది 1.9కి పడిపోయింది. 2080నాటికి మన దేశ జనాభా 180–190 కోట్ల మధ్య ఉండవచ్చు. ఆ తర్వాత స్థిరపడటం ప్రారంభమవుతుంది. మొత్తం మీద భారతదేశ జనాభా 200 కోట్లు లోపుగానే ఉండవచ్చునని అన్ని అంచనాలు చెప్తున్నాయి.

సంతానోత్పత్తి రేటు తగ్గుదల..

సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడానికి కారణాలేమిటంటే, అభివృద్ధి, విద్యా స్థాయిలు పెరుగుతుండటమేనని చంద్రన్ చెప్పారు. మహిళలు విద్యావంతులవుతుండటంతో పెళ్లి, పిల్లల్ని కనడం, కుటుంబం పరిమాణంపై నిర్ణయాలు తీసుకోవడంపై వారి ప్రభావం పడుతున్నదన్నారు. గర్భనిరోధక సాధనాలు అందుబాటులో ఉండటం, సంతానోత్పత్తిని నియంత్రించే పద్ధతులు విస్తృతంగా ఉండటం కూడా సంతానోత్పత్తి తగ్గుదల వేగవంతమవడానికి దోహదపడుతున్నదన్నారు. ఈ రోజుల్లో దంపతులకు మెరుగైన సమాచారం అందుబాటులో ఉంటున్నదని, ఎప్పుడు, ఎందరు పిల్లల్ని కనాలో నియంత్రించుకుంటున్నారని తెలిపారు. ఆలస్యంగా పెళ్లి జరగడం, ఆర్థిక అవకాశాలు విస్తరించడం, ముఖ్యంగా మహిళలు ఉన్నత చదువులు చదువుతుండటం, కెరీర్‌లో ఎదుగుతుండటం వంటి వాటి వల్ల పునరుత్పాదన విధానాలు మారుతున్నట్లు తెలిపారు.అభివృద్ధి పెరిగితే, సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నదన్నారు. నిరక్షరాస్యుల్లో ఇప్పటికీ సంతానోత్పత్తి రేటు మూడు కంటే ఎక్కువగా ఉంటున్నదని, విద్యావంతుల్లో 1.5 నుంచి 1.8 ఉంటున్నదని చెప్పారు. కేరళ రాష్ట్రం 1987–1989 నాటికి పునఃభర్తీ రేటు 2.1ని సాధించిందని, ప్రస్తుతం ఇది 1.5కు పతనమైందని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా టోటల్ ఫెర్టిలిటీ రేటు చాలా తక్కువగా ఉందన్నారు. ఆరోగ్య సంరక్షణ మెరుగుపడటంతో ఆయుష్షు పెరుగుతున్నదని, 60 ఏళ్లు పైబడి జీవిస్తున్నవారు పెరుగుతున్నారని తెలిపారు. యువత ఉపాధి కోసం వలస పోతుండటంతో వృద్ధుల సంరక్షణ విషయంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని చెప్పారు. వయోవృద్ధులకు డే కేర్ సర్వీసుల పట్ల ఆకర్షణ పెరుగుతున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ స్థలంలో విల్లాలు కట్టి అమ్మకం...

హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలోని కిష్టారెడ్డిపేటలో రెయిన్‌బో మెడోస్ నిర్మాణ సంస్థ పాల్పడిన అతిపెద్ద రియల్ ఎస్టేట్ మోసం తాజాగా వెలుగు చూసింది. ప్రభుత్వ స్థలంలో విల్లాలను కట్టి 40కోట్లకు మోసం చేసింది. రెవెన్యూ అధికారులు ఈ తతంగాన్ని చోద్యం చూశారే తప్ప నిలదీయలేదు. హెచ్‌ఎండీఏ ఆమోదించిన లేఅవుట్‌గా నమ్మించి, పలు సర్వే నంబర్లలో ఏకంగా 40 విల్లాలను అక్రమంగా నిర్మించి అమాయక ప్రజలకు విక్రయించారు. ఇటీవల రెవెన్యూ అధికారుల సర్వేలో ఈ విల్లాలన్నీ సర్వే నంబర్లు 198, 199, 204, 208, 210లలోని ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, కొనుగోలు దారులు తీవ్ర ఆ ందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విల్లాల కోసం ఒక్కో కుటుంబం రూ. 90 లక్షల నుంచి రూ. 1.1 కోటి వరకు వెచ్చించింది. మొత్తంగా, బాధితులు సుమారు రూ. 40 కోట్లకు పైగా పెట్టుబడిని నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ మోసం వెలుగులోకి రాగానే, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆందోళనకు దిగారు. గతంలోనే కొందరు బాధితులు అనుమానం వ్యక్తం చేసినప్పుడు, ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే తాము తీసుకున్న డబ్బు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని రెయిన్‌బో మెడోస్ సంస్థ లిఖితపూర్వక ఒప్పందం (ఓక్షజ) ఇచ్చింది. అయితే, ఇప్పుడు అది ప్రభుత్వ స్థలం అని నిర్ధారణ కావడంతో, నిర్మాణ సంస్థ స్పందించకుండా ముఖం చాటేయడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తమ ఇళ్లు ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు తేలడంతో, హె చ్‌ఎండీఏ, ఎంఆర్ఓ, ఆర్‌డిఓ వంటి ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వ భూమిని తని ఖీ చేయకుండా ఈ నిర్మాణాలకు ఎలా అనుమతి ఇచ్చాయని బాధితులు తీవ్ర

# సోనియా, రాహుల్ చుట్టు బిగుస్తున్న ఉచ్చు!




న్యూఢిల్లీ,నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు మరో ఆరుగురిపై తాజా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఢిల్లీ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్‌తో పాటు సామ్ పిట్‌రోడా సహా మరో ముగ్గురు వ్యక్తులు, ఏజేఎల్, యంగ్ ఇండియన్, డాటెక్స్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది.తాజా ఎఫ్ఐఆర్‌తో సోనియా, రాహుల్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు ఉందిఎఫ్ఐఆర్ వివరాలు ఇలా ఉన్నాయి: సోనియా, రాహుల్ నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని, AJ% ఆస్తుల స్వాధీనం విషయంలో భారీ అవకతవకలు జరిగాయని, కోల్‌కతా కేంద్రంగా ఉన్న షెల్ కంపెనీ 'డోటెక్స్' పేరును కూడా జోడించారు. యంగ్ ఇండియన్ పేరుతో ఆస్తుల బదిలీపై పెద్ద ఎత్తున ప్రశ్నలు లేవనెత్తారు. కాగా, ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవాలనే అంశంపై నిర్ణయాన్ని ఢిల్లీ కోర్టు డిసెంబర్ 16కి వాయిదా వేసింది.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేషనల్ హెరాల్డ్ కేసు పలుదఫాలుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఇప్పటికే ఈ కేసుపై అధికారుల ఎదుట రాహుల్, సోనియా హాజరయ్యారు. ఈ కేసులో చాలా మంది కాంగ్రెస్ నేతల పేర్లను కూడా గతంలో ఈడీ ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును కూడా చేర్చారు. వివాదాస్పద యంగ్ ఇండియన్ సంస్థకు సీఎం రేవంత్ రెడ్డి 2019–22 మధ్య విరాళాలు ఇచ్చారని పేర్కొన్నది. ఈ మేరకు ఏప్రిల్ 9వ తేదీన ఢిల్లీలోని స్థానిక కోర్టులో ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది.కాగా, నేషనల్ హెరాల్డ్ ఆస్తుల కొనుగోలుకు కాంగ్రెస్ పార్టీ నిధులను దుర్వినియోగం చేసిందని ఆరోపిస్తూ బీజేపీ నేత సుబ్రమణ్యస్వామి 2012లో కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు మొదలైంది. సీబీఐ విచారణ మొదలై మధ్యలోనే నిలిచినప్పటికీ, ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు వేగవంతం అయింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com